Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

PRAJA TELEVISION
The People's Favour
రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 127 | హైదరాబాద్ | ఆదివారం 29 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## సంక్షోభం నుంచి దేశాన్ని రక్షిస్తాం

### యుద్ధ సవాళ్లను ఎదుర్కొంటాం

రైతులపై భారం పడకుండా చర్యలు తీసుకుంటాం

రాజకీయ పార్టీలు తప్పుడు ప్రచారాలు చేయొద్దు

నోయిడా విమానాశ్రయం ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

నోయిడా, మార్చి 28: పశ్చిమాసియా సంక్షోభం నుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రైతులపై యుద్ధభారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సంక్షోభ సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో

- మిగతా 2వ పేజీలో





## మూసీ ప్రక్షాళనకు అడ్డుపడితే శివతాండవమే

### ఎన్ని సమస్యలెదురైనా పూర్తిచేసి తీరతాం

ఎన్జీటీలో కేసును వెనక్కి తీసుకోకపోతే వారిని ప్రజలే బహిష్కరిస్తారు: సీఎం రేవంత్‌రెడ్డి

రూ.700 కోట్లతో నిర్మించనున్న ఓంకారేశ్వర ఆలయానికి భూమిపూజ

**హైదరాబాద్, మార్చి 28 (ప్రజాతీర్పు):**

ఓట్లు.. నోట్ల కోసం మూసీ నదిని అభివృద్ధి చేయడం లేదని, ఈ(ఓంకారేశ్వర) దేవాలయాన్ని చూపించి ఒక్క ఓటు కూడా అడగమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరైనా మూసీ ప్రక్షాళన అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే ప్రభుత్వం శివతాండవం చేస్తుందంటూ హెచ్చరించారు. ఈశ్వరుడి ఆశీర్వాదంతోనే ఆలయ నిర్మాణం జరుగుతోందన్నారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలో ఉస్మాన్‌సాగర్ దిగువనున్న వీరభద్రస్వామి-మచిలేశ్వర దేవాలయం గుట్టపై నూతన ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శనివారం భూమిపూజ చేశారు. తొలుత గుట్టపై ఉన్న దేవాలయాల్లో పూజలు చేసి, పక్కనున్న గోశాలలో గోపూజ నిర్వహించారు. మొయినాబాద్ మండలం ఎన్కేపల్లి వద్ద ప్రభుత్వం ఆధ్వర్యంలో 99 ఎకరాల్లో రూ.157 కోట్లతో నిర్మించదలచిన గోశాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం సభలో మాట్లాడుతూ.. "మచిలేశ్వర ఆలయానికి 1400 సంవత్సరాల చరిత్ర ఉంది. ఎంతో మంది యోగులు ఈ గుట్టపై తపస్సు చేశారు. పవిత్రమైన నేలపై ప్రస్తుతమున్న దేవాలయాలను పునరుద్ధరించుకోవడంతోపాటు.. పక్కనున్న 8 ఎకరాల్లో రూ.700 కోట్లతో అద్భుతమైన శివాలయాన్ని నిర్మిస్తున్నాం. కాకతీయుల కళా వైభవాన్ని చాటిచెప్పే.. రామప్ప దేవాలయం తరహాలో ఈ గుడి నిర్మాణం ఉంటుంది. దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం.

మూసీ పునరుజ్జీవంపై ఎన్ని విమర్శలొచ్చినా, అడ్డంకులు ఎదురైనా ముందుకు సాగిపోవాలని ఉప ముఖ్యమంత్రి నాకు మద్దతు తెలిపారు. మొదటి అడుగుగా

- మిగతా 2వ పేజీలో



## రక్షకులే భక్షకులు అవుతున్నారు

111 జీవో పరిధిలో స్టోన్ క్రషర్లు

మైనింగ్ అక్రమాలపై

సభాసంఘం వేయాల్సిందే

సిటింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

భారాస నేత హరీశ్‌రావు డిమాండ్

**హైదరాబాద్, మార్చి 28 (ప్రజాతీర్పు):**

'కంచె చేను మేసినట్లుగా.. ప్రభుత్వంలో రక్షకులే భక్షకులవుతున్నారు. రాష్ట్రంలో మైనింగ్ అక్రమాలతో ఖజానాకు భారీగా గండిపడుతోంది. జీవో 111 పరిధిలో యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన జరుగుతోంది. జంట జలాశయాలు కాలుష్యం బారిన పడుతున్నాయి. శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలోని రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ అక్రమ మైనింగ్ చేస్తోందంటూ గనులశాఖ రెండుసార్లు నోటీసులు

- మిగతా 2వ పేజీలో

## అవినీతి, హింసకు చిరునామా!


### మమత సర్కారుపై బీజేపీ చార్జిషీట్

15 ఏళ్లుగా అసమర్థ పాలన: అమిత్ షా

చొరబాట్లకు కేంద్రంగా మార్చారని నిప్పులు

కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్ 15 ఏళ్ల పాలనలో పశ్చిమబెంగాల్ అన్ని రంగాల్లోనూ తీవ్ర వెనకబాటుకు గురైందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. "ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేవలం ము స్లిం సంతుష్టీకరణ రాజకీయాలు, అవినీతి, రాజకీయ హింసనే నమ్ముకున్నారు. రాజకీయంగా ఎదిగేందుకు, అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అబద్ధాలు, హింసనే

- మిగతా 2వ పేజీలో



## బ్లాక్ మెయిలింగ్‌కు భయపడం.. మైనింగ్‌పై నిగ్గుదేలుస్తాం

2014 నుంచి మైనింగ్ లీజులు, అక్రమాలపై సీబీసీఐడీ విచారణ జరుపుతాం

వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోగా నిజాలు నిగ్గుతేల్చి నివేదిక ప్రవేశపెడతాం

శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన

రాఘవ కన్‌స్ట్రక్షన్స్, హరీశ్ సోదరుడి మైనింగ్.. అన్నింటిపై విచారణ

ఒక్కొక్కరి సంగతి తేలుస్తాం.. మైనింగ్ తప్పిదాల్లో ఎవరినీ ఉపేక్షించం

గతంలో హరీశ్, కేటీఆర్ రూ. వేల కోట్ల ఇసుక మాఫియా నడిపారు

ఆదాయ పంపకాల్లో తేడాలతోనే కవితను కేటీఆర్ బయటకు గెంటారు

-2లో



## మూసీ పేరిట లక్షన్నర కోట్ల అవినీతి



ప్రజలను భయపెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

స్కాములు, అవినీతిపై ప్రశ్నిస్తే బెదిరింపులు

పిచ్చోడి చేతిలో రాయిలాగా రాష్ట్రం పరిస్థితి

ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రాజెక్టు చేపట్టాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మార్చి 28 (ప్రజాతీర్పు):**

మూసీ పేరిట సీఎం రేవంత్‌రెడ్డి లక్షన్నర కోట్ల అవినీతికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణలో తన స్కాములు, అవినీతి గురించి ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. తాను చేస్తున్న అవినీతి ప్రశ్నిస్తే శివతాండవం చేస్తాను అంటూ సీఎం మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మైనింగ్ అక్రమాలను ప్రశ్నించిన సందర్భంలో కూడా ప్రతిపక్షాన్ని బెదిరించే ధోరణి ప్రదర్శించారని అన్నారు. హామీల అమలుకు ఒక్క రూపాయి లేదని చెప్పే సీఎం, తన అవినీతి సొమ్ముల కోసం మూసీ పేరిట లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తానని ప్రకటించడం దారుణమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వం 16 వేల కోట్లతో రూపొందించిన సమగ్ర ప్రణాళికను పక్కన పెట్టి, భారీ అంచనాలతో అవినీతి కార్యక్రమాన్ని చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం మూసీ నదిలో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాన్ని దాదాపుగా పూర్తి చేసిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని మూసీలోకి పంపించే ప్రణాళిక కూడా సిద్ధంగా ఉందని గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రస్తుత ప్రభు త్వం అంచనాలను అనవసరంగా పెంచి అవినీతికి మార్గం సుగమం చేస్తోందని విమర్శించారు. మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షలాది ఇళ్లను

-2వ పేజీలో



## అతి భీకరదాడులు

### 29వ రోజూ అమెరిక్షట ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం

గాజాలో ఇజ్రాయెల్ దాడిలో ఇద్దరు సోదరుల మృతి

అబుదాబిలోని ఖలీఫా ఎకనామిక్ జోన్స్ సమీపంలో క్షిపణి దాడి..

ఆరుగురు భారతీయులకు గాయాలు.. డ్రోన్ దాడిలో దెబ్బతిన్న కువైట్ రాడార్ వ్యవస్థ

ఒమన్‌లోని సలాలా పోర్టులో డ్రోన్ దాడి.. సిరియాలో ఐదుగురు రైతులు మృతి

మరో 8 మందికి గాయాలు.. 174 క్షిపణులను, 385 డ్రోన్లను కూల్చేసిన బహ్రెయిన్

సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌పై ఇరాన్ దాడి

-2లో

# మూసీ పేరిట లక్షన్నర కోట్ల అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

కూల్చివేయడానికి, దాదాపు 3000 ఎకరాల భూమిని సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మూసీ ఒడ్డున ఉన్న ఇళ్లు చట్ట విరుద్ధమని చెప్పే ప్రభుత్వం, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, బిజినెస్ సెంట ర్లు నిర్మించాలనుకోవడం ద్వంద్వ వైఖరి అని అన్నారు. మూసీ పేరిట జరుగుతున్న అవినీతి చర్యలను జాతీయ స్థాయి ప్రముఖులు కూడా వ్యతిరేకిస్తున్నారని, గాంధీ కుటుంబ సభ్యు లు సైతం దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. అయినప్పటికీ ఇప్పుడు దేవుడి పేరు ను ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి తన అధికార అహంకారాన్ని తగ్గించుకొని, మూసీ ప్రాజెక్టును ప్రజలకు ఇబ్బంది కలగకుండా అమ లు చేయాలని, లేదంటే లక్షలాది ఇళ్లను కూల్చిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి లాగా మారిందని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మూసీ ప్రాజెక్ట్ పై అసలు ప్రణాళికలు లేకుండా, డీపీఆర్ కూడా సిద్ధం చేయకుండా అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటున్నారని కేటీఆర్ ఆరో పించారు. స్థానిక ఈవెంట్‌లు ఫర్ జోన్ పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తూ, పెద్దల ఇళ్లను వదిలేస్తున్నారని, ఇది ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్య త యువతపై ఉందని, మూసీ పునరుజ్జీవం పేరుతో పేదల జీవితాలను నాశనం చేయడాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తు తం వేలాది కుటుంబాలు భయాందోళనలో ఉన్నాయని, ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భావోద్వేగ అంశమని గుర్తుచేశారు. రాబో యే కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ మొదటివారంలో మేధావులు, పర్యావరణ నిపుణుల తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 14 వరకు ప్రతి కాలేజీ, ప్రతి బస్తీలో ప్రచారం చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. వెంటనే తాళాలు తీసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, లేకపోతే ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా వేలాది మందితో వెళ్లి తాళాలు బద్దలుకొట్టి ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు.

### ఇళ్లను కూలుస్తూ, భూముల గుంజుకుంటే సహించం: సబితా

45 ఏళ్ల నుంచి రంగారెడ్డి ప్రజల ఆశీర్వాదంతో తమ కుటుంబం సేవలు అందిస్తున్నదని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. 'మాకు ఎన్నో పదవులిచ్చిన రంగారెడ్డి జిల్లా ప్రజలకు ఏ సమస్య వచ్చినా తీర్చడం మా బాధ్యత' అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి కేసీఆర్ కుటుంబం తర్వాత నా కుటుంబంపైనే ప్రేమ ఎక్కువ అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మూసీ పరివాహక ప్రాంతానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములను కూడా సీఎం లాక్కుంటూ ఉంటే, పేదల ఇళ్లను కూల్చుతుంటూ తమాషా చూస్తూ కూర్చుంటామా అని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ మా ప్రాంతం, అక్కడ నివసిస్తున్నది మా ప్రజలు అని, ఏదో సీఎం వచ్చి బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరిస్తే వణికిపోవడానికి ఎవరూ సిద్ధం లేరని హెచ్చరించారు.

# సంక్షోభం నుంచి దేశాన్ని రక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి కొనసాగుతోందన్నారు. యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధా ని వివరించారు. ఉత్తరప్రదేశ్ జేవార్‌లో పీపీపీ భాగస్వామ్యంతో రూ. 11,200 కోట్లతో నిర్మించిన నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ పశ్చిమాసియాలోని పరిస్థితులను ప్రపంచమంతా గమనిస్తోందన్నారు. గత నెలరో జులుగా జరుగుతున్న భీకర పోరు కారణంగా ఆహారం, ఇంధనం, గ్యాస్‌పై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతిదేశం ఈ సంక్షోభాన్ని అధిగ మించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పారు. సంక్షోభ సమయాలను ధీటుగా ఎదుర్కొనేందుకు ప్రజలంతా ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని పిలుపుని చ్చారు. ప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయొద్దని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

# రక్షకులే భక్షకులు అవుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

జారీచేసింది. దీనిపై సభాసంఘాన్ని ఏర్పాటు చేయాలి' అని భారాస శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తాను చేసిన ఆరోపణలు తప్పయితే తనను ఉరి తీయాలని, శాసనసభ్యుడి పదవికి అనర్హుడిని చేయొచ్చని వ్యాఖ్యానించారు. "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ కలుషితం కావద్దంటారు. కానీ అధికారులు అందులోని ఇళ్లను కూల్చేస్తున్నారు.. హిమాయత్‌సాగర్, గండిపేట కాలుష్యానికి క్రషర్లే కారణమవుతున్నాయని మైనింగ్ అధికారులే చెబున్నారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోంది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు మినరల్ డీలర్ లైసెన్స్, సీఎఫ్‌ఈ, సీఎఫ్‌ఓ వంటి ఎనిమిది రకాల అనుమతులుండాలి. ఇవేమీ లేకుండా క్రషర్ నడుపుతున్నారు. జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో అక్రమాలు బయటపడ్డాయి. 5130 టన్నుల స్టోన్ దొరికింది. దీనికి ఆ సంస్థ ఎలాంటి ఆధారాలు చూపలేదు. మైనింగ్‌శాఖ రంగారెడ్డి జిల్లా ఏడీ రెండుసార్లు నోటీసులిచ్చినా స్పందించలేదు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై చర్యలు ఏవీ? ఈ సంస్థను సీజ్ చేయాలంటూ పీసీబీకీ 8.8.2025న లేఖ రాశారు. ఇంతకాలమైనా నిబంధనల ప్రకారం రూ.25 వేల జరిమానా, ఏడాది జైలు శిక్ష ఎందుకు వేయలేదు? భారాస పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సోదరుడిని మైనింగ్‌కు సంబంధించి చిన్నతప్పు చేశారంటూ రాత్రికి రాత్రే జైలులో పెట్టారు. ప్రతిపక్షానికి ఒక న్యాయం.. అధికారపక్షానికి మరో న్యాయమా? ఈ సంస్థ ఎవరిదో ప్రజలందరికీ తెలుసు. ఒక క్రషర్ కంపెనీతో కాలుష్యం పెరుగుతోందని తాను ఎక్స్‌లో పెడితే.. మంత్రి పొంగులేటి స్పందించారు. విచారణ జరిపిస్తామని ప్రభుత్వం చెప్పడం మంచిదే. పొంగులేటి రాజీనామా చేశాకనే.. విచారణ జరిపించాలి.

### ఓబుళాపురం గనులపై కమిటీ వేయలేదా?

ఉమ్మడి ఏపీలో ఓబుళాపురం గనులపై ఆరోపణలు వస్తే..వైఎస్ హౌస్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన ప్రతిపక్ష ఎమ్మెల్యే నాగం జనార్దన్‌రెడ్డినే కమిటీకి ఛైర్మన్‌గా వేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నా. 111 జీఓ ప్రాంతంలో జరుగుతున్న మైనింగ్ అక్రమాలపై హౌస్‌కమిటీ వేయాలి. ప్రతిపక్షం నుంచే కమిటీ ఛైర్మన్‌ను నియమించాలి. లేదా సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. నాకు పొంగులేటి మిత్రుడే. ఇద్దరం భారాసలో కలిసి పనిచేశాం. ఒక తప్పు జరిగినప్పుడు.. ఆ తప్పును ఆధారాలతో సహా బయటపెట్టడం, రాష్ట్ర ఖజానాను కాపాడటం ప్రతిపక్షంగా మాబాధ్యత" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# అవినీతి, హింసకు చిరునామా!

(మొదటి పేజీ తరువాయి)

నమ్ముకు న్నారు. దేశంలోకి అక్రమ చొరబాట్లకు బెంగాల్‌ను ప్రధాన ద్వారంగా మార్చారు" అంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఆ అక్రమాల న్నింటికీ బీజేపీ అడ్డుకట్ట వేసి తీరుతుందన్నారు. మమత సర్కారు తీరుపై పలు అభి యోగాలతో చార్జిషీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శనివారం కోల్‌కతాలో ఆయన మీడియాతో మాట్లాడారు. మమత ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ ఘోరంగా విఫలమైందని తూర్పారబట్టారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను జాతీయ భద్రత కోసం జరుగుతున్న పోరాటంగా అభిర్ణించారు. 15 ఏళ్లుగా రాష్ట్రంలో భయోత్పాతంతో కూడిన పాలన సాగింది. ఈ ఎన్నికలు ఆ భయోత్పాతానికి, విశ్వాసానికి నడుమ జరుగుతున్న పోరాటం. మమత సర్కారు అసమర్థ పాలన, అవినీతి, రాజకీయ హింస, సంతుష్టీకరణ రాజకీయాలు, అక్రమ చొరబాట్లతో పాటు బంగ్లాదేశ్ సరిహద్దు గుండా ఫెన్సింగ్, ఓటర్ల జాబితా ప్రక్షాళన కూడా ప్రధాన ప్రచారాంశాలుగా ప్రజల్లోకి వెళ్తాం" అని ప్రకటించారు. బంగ్లాదేశ్ నుంచి పశ్చిమబెంగాల్ గుండా దేశంలోకి సాగుతున్న చొరబాట్లు జాతీయ భద్రతకే సవాలుగా పరిణమిస్తున్నాయని అమిత్ షా ఆందోళన వెలిబుచ్చారు. అస్సాంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అక్రమ చొరబాట్లకు పూర్తిగా అడ్డుకట్ట పడిందని ఆయన చెప్పారు. "ప్రస్తుతం చొరబాట్లకు బెంగాల్ ఏకైక మార్గంగా మిగిలిందంటే మమత సంతుష్టీకరణ రాజకీయాలే అందుకు కారణం. వాటివల్ల వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన సిలిగురి కారిడార్ భద్రతే పెను ప్రమాదంలో పడింది. అందుకే ఈ అసెంబ్లీ ఎన్నికలు ఒక్క బెంగాల్‌కు మాత్రమే గాక దేశమంతటికీ చాలా కీలకంగా మారాయి. ఒకరకంగా దేశ భద్రతే ఈ ఎన్నికలతో ముడిపడి ఉంది" అని చెప్పారు. "కేంద్రం ఎన్నిసార్లు కోరినా బంగ్లాదేశ్ సరిహద్దులను ఫెన్సింగ్‌తో బలోపేతం చేసేందుకు భూమి కేటాయించేందుకు మమత ససేమిరా అన్నారు. చొరబాటు దారులతో తృణమూల్ ఓటుబ్యాంకును బలోపేతం చేసుకోవాలన్న దురాలోచనే ఇందుకు ఏకైక కారణం" అని అమిత్ షా ఆరోపించారు.

# అడ్డుపడితే శివతాండవమే

(మొదటి పేజీ తరువాయి)

ఓంకారేశ్వర ఆలయానికి శంకుస్థాపన చేశాం. దీన్ని దక్షిణ కాశీగా అభివృద్ధి చేస్తాం. తర్వాత ముస్లింల కోసం పురానాపూల్ వద్ద మక్కా మసీదులాంటి భారీ ప్రార్థనాలయాన్ని కడతాం. సిక్కుల కోసం స్వర్ణ దేవాలయం తరహాలో గౌలిగూడలో గురుద్వార్‌ను నిర్మిస్తాం. క్రైస్తవుల కోసం ఉప్పల్-నాగోల్ ప్రాంతంలో మెదక్ చర్చిని ప్రతిబింబించే ప్రార్థనాలయాన్ని నెలకొల్పుతాం. మూసీలో కలుస్తున్న కోటిన్నర మంది విసర్జకాలు, పశువుల కళేబరాలు, పరిశ్రమలు వదిలే కాలుష్య జలాలతో నగరవాసులతోపాటు నల్గొండ జిల్లా వరకు ఉన్న అనేక గ్రామాలు శిక్ష అనుభవిస్తున్నాయి. పుట్టే పిల్లలైనా మంచిగా బతకాలని యువ జంటలను గ్రామాల నుంచి బయటకు పంపిస్తున్నారు. అందుకే.. బాధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులంతా మూసీ అభివృద్ధికి మద్దతిస్తున్నారు. ఎంత ఖర్చయినా, ఎన్ని సమస్యలు ఎదురైనా పనులను పూర్తి చేసి తీరతాం. గోదావరి నుంచి నగరానికి 20 టీఎంసీల నీటిని తీసుకొచ్చే పనులు 8 నెలలుగా జరుగుతున్నాయి. అందులోని ఐదు టీఎంసీల నీటిని జంట జలాశయాల నుంచి మూసీ, ఈసా నదుల్లోకి వదులుతూ.. నిత్యం మూసీలో మంచి నీటి ప్రవాహం ఉండేట్టు చర్యలు తీసుకుంటాం.

### మీకు ప్రజాప్రతినిధులుగా కొనసాగే హక్కుందా?

ఓ అక్క ఉంది. 45 ఏళ్లుగా ఆమె కుటుంబం రాజకీయాల్లో అనేక పదవులు అనుభవిస్తోంది. ఇప్పుడు ఆమె కొడుకు మూసీ పనులను అడ్డుకునేందుకు జాతీయ హరిత ట్రైబ్యునల్(ఎన్జీటీ)లో కేసు వేశాడు. మీకు ఇంకా ప్రజాప్రతినిధులుగా కొనసాగే హక్కుందా? నాకూ వాళ్ల కుటుంబంతో సాన్నిహిత్యం ఉండేది. ఆమె అప్పట్లో ఇలా లేకుండె. సావాస దోషం వల్ల మారిపోయారు. ఈ వేదిక నుంచి ఆమెకు విజ్ఞప్తి చేస్తున్నా. ఎన్జీటీ కేసును వెనక్కి తీసుకోవాలి. లేదంటే ఈ ప్రాంత ప్రజలే మిమ్మల్ని బహిష్కరిస్తారు. మీ వెనుక ముసుగు వేసుకుని ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పని చేస్తున్న వారికీ అదే పరిస్థితి" అని సీఎం పరోక్షంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, భారాస నేతలను ఉద్దేశించి విమర్శలు చేశారు. కార్యక్రమంలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, నవీన్‌యాదవ్, అనిల్‌కుమార్‌రెడ్డి, సీఎస్ కె.రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సముద్రాల ఒడ్డున ఉన్న నగరాలు ఎంతో అభివృద్ధి చెందాయి. మనకు సముద్ర తీరం లేదు. నదులనూ సద్వి నియోగం చేసుకోలేకపోతున్నాం. తరాలు నష్టపోయాయి. ఇలాగే ఉంటే హైదరాబాద్ కనుమరుగవుతుంది. ఢిల్లీనే అందుకు ఉదాహరణ. ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు నివాసం ఉండే ప్రాంతంలో కాలుష్యం ఎక్కువగా ఉంది. యమునా నదిలో భరించలేని దుర్వాసన. గాలి పీల్చలేని పరిస్థితులతో ఢిల్లీ ప్రభుత్వం సెలవులు ప్రకటిస్తోంది. హైదరాబాద్‌లో అలా జరగొద్దనే.. మూసీ నదిని పర్యాటకంగా, సంపదను సృష్టించే జీవనాడిగా, మత సామరస్యానికి ప్రతీకగా అభివృద్ధి చేస్తున్నాం.

### అదిగో ఆధునిక గోశాల

నగర శివారులోని ఎన్కేపల్లి గ్రామంలో ఆధునిక గోశాల నిర్మాణం షురూ కానుంది. రూ.157 కోట్లతో హెచ్‌ఎండీఏ ఈ ప్రాజెక్టు చేపడుతోంది. ఏడాదిలో పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశారు. ఒక్కో షెడ్డులో 100 ఆవులు ఉండేలా 10 ఆధునిక షెడ్లు, షవర్‌తో కూడిన వాషింగ్ టన్నెళ్లు నిర్మిస్తారు. 54 ఎకరాల్లో డ్రిప్ విధానంలో పచ్చగడ్డి, ఇతర పశుమేత పెంపకం చేపడతారు. పశు వైద్యశాల నిర్మించనున్నారు. అక్కడ పనిచేసే వైద్యులు, స్టాఫ్, పారామెడికల్, ఇతర పనివారికి క్వార్టర్లు నిర్మిస్తారు. నెయ్యి తయారీ యూనిట్లు.. గోబర్ గ్యాస్ యూనిట్, 3 నుంచి 4 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లు.. ఇలా సకల వసతులు గోశాలలో కల్పించనున్నారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత నిర్వహణ బాధ్యతను పశుసంవర్ధక శాఖకు అప్పగిస్తారు.

# భయపడం.. మైనింగ్‌పై నిగ్గుదేలుస్తాం

**హైదరాబాద్, మార్చి 28 (ప్రజాతీర్పు):**

రాష్ట్రంలో అక్రమ మైనింగ్ విషయంలో విపక్ష బీఆర్ఎస్ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతోందని.. అయినప్పటికీ తమ ప్రభుత్వం ఏమాత్రం భయపడబోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన 2014 జూన్ 2 నుంచి నేటి వరకు ఇచ్చిన మైనింగ్ లీజులు, అక్రమాలపై పూర్తిస్థాయి సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు శాసనసభ వేదికగా సీఎం ప్రకటించారు. ప్రధానంగా అక్రమ మైనింగ్ ఆరోపణలు వచ్చిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్, హరీశ్ సోదరుడి మైనింగ్ సంస్థ సహా ఆరు సంస్థలపైనా సమగ్ర దర్యాప్తు ఉంటుందన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోగా ఈ విచారణ ముగించి నిజాలను నిగ్గుతేల్చి సభ ముందు నివేదికను ఉంచి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో పద్దులపై చర్చ సందర్భంగా రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మంత్రి పొంగులేటికి చెందినదని.. ఆ సంస్థ మైనింగ్ అక్రమాలపై సభాసంఘాన్ని వేయడంతోపాటు విచారణ సజావుగా సాగేలా సంబంధిత మంత్రి రాజీనామా చేయాలంటూ సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. సభ వెల్‌లోకి దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతోపాటు అక్కడే బైఠాయించి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ఈ కీలక ప్రకటన చేశారు. ఇసుక లేదా లీజు మాఫియాలో గతంలో ఫైన్లు, పెనాల్టీలు వేసి వాటిని తగ్గించి సంబంధిత వ్యక్తులను పార్టీలో చేర్చుకొని మళ్లీ ఆ చార్జీలను తొలగించాలని చేసిన ప్రయత్నాలన్నింటినీ ఈ విచారణ ద్వారా తేల్చి ఒక్కొక్కరి సంగతి తేలుస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ ఆదాయానికి గండిపడినా, ఖనిజ లేదా ఇతర ఆదాయానికి గండిపడేలా ఎలాంటి తప్పిదాలు జరిగినా ఎవరినీ ఉపేక్షించబోమని తేల్చిచెప్పారు.

### నాడు బెదిరించి.. లీజులు రాయించుకొని

'సిరిసిల్ల నియోజకవర్గం నేరెళ్లలో దళితులను ఇసుక లారీతో ఢీకొట్టించి చంపి సంతోశ్‌రావు తండ్రి రవీందర్‌రావుకు సంబంధించిన నేరెళ్ల ఇసుక మాఫియా అక్రమ ఇసుక రవాణా చేసింది. శిరీష గ్రానైట్స్ జియో గ్రానైట్స్ ఏపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేవి. గతంలో మైనింగ్ శాఖ మంత్రిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే ఆయన్ను బెదిరించి వారి మైనింగ్ లీజును రాయించుకున్నారు. మిడ్‌వెస్ట్ గ్రానైట్స్‌కు సంబంధించి ఇప్పుడు రెవెన్యూ మంత్రిని బ్లాక్‌మెయిల్ చేసేందుకు ప్రయత్నిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సోదరుడు మహేశ్‌రావు అక్రమ మైనింగ్ చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులకు చెందిన శ్వేత గ్రానైట్స్ అక్రమ మైనింగ్‌పై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణే కాకుండా ఈడీ విచారణ కూడా జరుగుతోంది. బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు చెందిన గాయత్రి గ్రానైట్స్‌పై గతంలో ఫైన్లు, పెనాల్టీలు వేసి లొంగదీసుకొని మళ్లీ ఆర్బిట్రేషన్‌లో తగ్గించి గాయత్రి గ్రానైట్స్ రాయించుకొని అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారు'అని రేవంత్ ఆరోపించారు. వాటన్నింటిపైనా విచారణ జరిపిస్తామన్నారు.

### ఇసుక ఆదాయం పెంచాం..

'మేం అధికారంలోకి వచ్చాక పెంచిన ఆదాయం కళ్ల ముందు ఉంది. రాష్ట్రానికి ఇసుక ద్వారా ఆదాయం 2020--21లో రూ. 721 కోట్ల ఆదాయం వస్తే 2025--26లో రూ. 972 కోట్లు (35 శాతం) పెంచాం. నిర్మాణ రంగం కుంటుపడిందని, రియల్ ఎస్టేట్ దెబ్బదిన్నదని ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దెబ్బతింటే మేం ఇసుకను బుక్కుతున్నామా? బిర్యానీ వండుకొని తింటున్నామా? ఇసుకలోనే ఏడాదికి రూ. వెయ్యి కోట్ల ఆదాయం పెరిగిందంటే అర్థం ఏమిటి?'అని సీఎం రేవంత్ ప్రశ్నించారు.

### బురదజల్లేందుకే బ్లాక్‌మెయిలింగ్..

'బీఆర్ఎస్ నేతల దోపిడిని నిలువరించి ఇసుక, మైనింగ్‌లో ఆదాయం పెంచితే రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వచ్చి గత పదేళ్లలో బీఆర్ఎస్ సాగించిన దోపిడి ప్రజలకు అర్థమవుతుందనే సంబంధిత మంత్రిపై బురదచల్లేందుకు, బ్లాక్‌మెయిల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఏపీ, తెలంగాణలో ఏ రెడ్డికైనా ఏదో ఒక రూపంలో బంధువులు, దూరపు బంధువులు ఉండటం సహజమే. మంత్రి పొంగులేటి, వారి కుటుంబ సభ్యులు, ఎవరో బంధువుల మధ్య ఏవో గొడవలు ఉంటే వాటితో మంత్రికేం సంబంధం? సొంత చెల్లినే ఇంట్లోంచి వెళ్లగొట్టి దోపిడికి పాల్పడిన మీరు.. మంత్రి బంధువులకు ఏవో వ్యాపారాలు ఉన్నాయని పొంగులేటికి ముడిపెట్టి ఆయన్ను బెదిరించి లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇది దిక్కుమాలిన చర్య. ఇలాంటి ప్రయత్నాలు చేయకండి. ఇటువంటి వాటి వల్ల మీకు ఎలాంటి ప్రయోజనం ఉండదు'అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

### రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై గతంలోనే చర్యలు..

'రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించి గతంలోనే ప్రభుత్వం నోటీసు ఇచ్చి చర్యలు తీసుకోవడంలో భాగంగా సీనరేజీ చార్జీ కింద రూ. 1.52 కోట్లు, పర్మిట్ ఫీజు కింద రూ. 1.22 కోట్లను ప్రభుత్వం, మైనింగ్‌శాఖ కట్టించుకుంది. ఇదేదో బీఆర్ఎస్ వాళ్లు కనిపెట్టి, ఫిర్యాదు చేస్తే తాము తీసుకున్న చర్య కాదు. మా ప్రభుత్వం తరఫున మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆ సంస్థకు నోటీసులిచ్చి చర్యలు తీసుకున్నారు. ఇందులో ప్రతిపక్షం కొత్తగా కనిపెట్టిందేమీ లేదు. 2025 ఆగస్టు 8న ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఫిర్యాదుతో ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌తో మంత్రికి ప్రత్యక్షంగా సంబంధం ఉంటే నోటీసులిచ్చి ఆదాయం రాబట్టే ప్రయత్నం ఏ ప్రభుత్వమైనా చేస్తుందా? ఇలాంటివి గత ప్రభుత్వంలో జరిగాయా?'అని విపక్ష సభ్యులను సీఎం రేవంత్ ప్రశ్నించారు. కాగా, సీఎం ప్రసంగం అనంతరం ప్యానెల్ స్పీకర్ బాలూ నాయక్ సభను ఆదివారం ఉదయం 10 గంటలకు వాయిదా వేశారు.

# అతి భీకరదాడులు

- 29వ రోజూ అమెరిక -ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం
- గాజాలో ఇజ్రాయెల్ దాడిలో ఇద్దరు సోదరుల మృతి
- అబుదాబిలోని ఖలీఫా ఎకనామిక్ జోన్స్ సమీపంలో క్షిపణి దాడి..

టెహ్రాన్/టైర్/బీరుట్/డమాస్కస్/రియాద్/మార్చి 28: పశ్చిమాసియాలో రోజురో జుకూ అతిభీకరదాడులు తీవ్రమవుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం ప్రారంభమై శనివారానికి 29 రోజులైంది. గాజాలో ఇజ్రాయెల్ దాడిలో ఇద్దరు సోదరులు మృతి చెందారు. అబుదాబిలోని ఖలీ ఫా ఎకనామిక్ జోన్స్ సమీపంలో జరిగిన క్షిప ణి దాడిలో ఆరుగురు భారతీయులకు గాయాలయ్యాయి. డ్రోన్ దాడిలో కువైట్ అం తర్జాతీ య విమానాశ్రయంలో రాడార్ వ్యవస్థ దెబ్బతిన్నది. ఒమన్‌లోని సలాలా పోర్టుపై డ్రోన్ దాడిలో కార్మికుడికి గాయమైంది.

సిరియా రైతులపై ఇజ్రాయెల్ దాడిలో ఐదుగురు మృతి చెంద గా, మరో 8 మందికి గాయాలయ్యాయి. ఇప్పటి వరకు 174 క్షిపణులను, 385 డ్రోన్లను బహ్రెయిన్ కూల్చేసింది. ఇరాక్‌లోని బస్రా ప్రావిన్స్‌లోని మజ్నూన్ చమురు క్షేత్రంలో ఓ డ్రోన్ కూలి పేలలేదు. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌పై ఇరాన్ దాడి చేసింది. ఈ దాడిలో 12 మంది అమెరికా సైనికులకు గాయాలయ్యాయి. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో ఇద్దరు సోదరులు మృతిచెందారు. గాజా స్ట్రిప్‌లో జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడిలో పాలస్తీనా కు చెందిన ఇద్దరు అన్నదమ్ములు మరణించారు. గాజాస్ట్రిప్ అంతటా ఇజ్రాయెల్ నియం త్రిత ప్రాంతాలను మిగిలిన ఎన్‌క్లే నుంచి వేరుచేసే 'ఎల్లోలైన్'కు సమీపంలో ఈ దాడి జరిగిం ది. మశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణల మధ్య ఈ ప్రాంతంలో తరచూ దాడులు జరుగుతున్నాయి. ఇరాన్ దాడుల వల్ల అబుదాబి పారిశ్రామిక కేంద్రం సమీపంలో మూ డో అగ్నిప్రమాదం జరిగింది. యూఏఈలోని అతిపెద్ద సమీకృత ఆర్థిక మండలాలు, పారిశ్రామిక కేంద్రాల్లో ఒకటైన ఖలీఫా ఎకనామిక్ జోన్స్ అబుదాబి సమీపంలో మూడో అగ్నిప్రమాదం సంభవించినట్లు అబుదాబి మీడియా కార్యాలయం తెలిపింది. ఈ బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకోవడం వల్ల పడిన శిథిలాల కారణంగా మూడుచోట్ల మంటలు చెలరేగాయని, ఇందు లో ఆరుగురు భారతీయులు గాయపడ్డారని వెల్లడించింది. మంటలను అదుపులోకి తెచ్చామని పేర్కొంది. ఇరాన్ డ్రోన్ దాడిలో కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం దెబ్బతింది. ఈ దాడుల వల్ల విమానాశ్రయంలోని రాడార్ వ్యవస్థకు భారీనష్టం వాటిల్లిందని కువైట్ పౌర విమానయాన అధికారులు తెలిపారు. ఒమన్‌లోని సలాలా పోర్టులో డ్రోన్‌దాడిలో కార్మికుడికి గాయమైంది. ప్రభుత్వవార్తా సంస్థ ప్రకా రం.. ఒమన్‌లోని సలాలా పోర్టును లక్ష్యంగా చేసుకుని జరిగిన డ్రోన్‌దాడిలో ఒక కార్మికుడు గాయపడ్డాడు. ఈ దాడి వల్ల మౌలిక సదుపాయాలపై స్వల్ప ప్రభావం పడిందని, విస్తృత అంతరాయం కలిగినట్లు తక్షణ నివేదికలు ఏవీ లేవని అధికారులు తెలిపారు. అమెరికా ఇరాన్ మధ్య ఒకప్పుడు మధ్యవ ర్తిగా ఉన్న ఒమన్, ఇప్పుడు ప్రాంతీయ ఉద్రిక్తతలలోకి లాగబడింది. ప్రాంతీయ వివాదాల్లో మస్కట్ చారిత్రాత్మకంగా తటస్థ వైఖరిని అవలంబిస్తూవస్తోంది. టెహ్రాన్‌లో ఇజ్రాయెల్ వైమానిక దాడుల పరంపరను పూర్తి చేసిందని ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ దాడులు ఇరాన్ పాలన, మౌలిక సదుపాయాల స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయని సైన్యం పేర్కొంది. మరోవైపు సిరియాపై ఇజ్రాయెల్‌దాడిలో ఐదుగురు రైతులు మృతిచెందారు. అల్-హన్ని యేలో సిరియారైతులపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మృతుల సంఖ్య కనీసం ఐదుకు పెరిగిందని లెబనాన్ జాతీయవార్తా సంస్థ తెలిపిం ది. మరో 8 మంది గాయపడగా, వారిని టైర్‌లోని ఆసుపత్రులకు తరలించారు. ఇరాక్‌లోని మజ్నూన్ చమురు క్షేత్రంలో డ్రోన్ కూలింది. కానీ ఎటువంటి ప్రాణనష్టంగానీ, ఆస్తి నష్టం గానీ జరగలేదు. శనివారం ఉదయం బస్రా ప్రావిన్స్‌లోని మజ్నూన్ చమురు క్షేత్రంలో ఒక డ్రోన్ కూలిపోయిందని ఇరాక్ రక్షణ మంత్రి త్వ శాఖ తెలిపింది. ఆ డ్రోన్ పేలకపోవడంతో ఎటువంటి నష్టం జరగలేదని పేర్కొంది. సౌదీ స్థావరంపై ఇరాన్ దాడిలో 12 మంది అమెరికా సైనికులకు గాయాలయ్యాయి. అమెరికా, సౌదీ అధికారులను ఉటంకిస్తూ 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' తెలిపిన ప్రకారం.. శుక్రవారం రాత్రి సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌పై ఇరాన్ దాడిలో కనీసం 12 మంది అమెరికా సైనికులు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ దాడిలో బాలిస్టిక్ క్షిపణి, అనేక డ్రోన్లను ఉపయోగించారని, అలాగే అమెరికా సైనిక ఇంధన సరఫరా విమానాలు కూడా దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. మరోవైపు మధ్య ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణి దాడి జరగడంతో కనీసం ఒక వ్యక్తి మరణించారని, మరో ఇద్దరు గాయపడ్డారని ఇజ్రాయెల్ మీడి యా తెలిపింది. ఇరాన్, హిజ్బుల్లా నుంచి కాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో, శు క్రవారం నుంచి శనివారం రాత్రికి రాత్రే బీర్ షెవా, ఇజ్రాయెల్ ప్రధాన అణుపరిశోధనా కేంద్రం సమీప ప్రాంతాల్లో మూడోసారి దాడి సైరన్లు మోగాయి. టెహ్రాన్ అంతటా దాడులు కొనసాగుతున్నాయని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ప్రస్తుతం రాజధాని టెహ్రాన్‌లో ప్రత్యక్ష సైనిక చర్య జరుగుతోంది. దక్షిణ టెహ్రాన్‌లో దాడి తర్వాత శిథిలాల నుంచి ప్రాణాలతో ఉన్న వారిని, మృతదేహాలను సహాయక సిబ్బంది బయటకు తీస్తున్నారు. నగరంలోని దక్షిణ జిల్లాలో ఓ నివాస భవనంపై అమెరికా- క్షిపణి దాడి జరిగిన తర్వాత సహాయక బృందాలు స్పందించాయి. మృ తుల సంఖ్య ఇంకా స్పష్టంగా తెలియలేదు. పశ్చిమ ఇరాన్‌పై శుక్రవారం జరిగిన దాడుల్లో కనీసం 20 మంది మృతి చెందారని ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. పశ్చిమ ఇరాన్‌లోని కెర్మాన్‌షా ప్రావిన్స్‌పై అమెరికా, ఇజ్రా యెల్ జరిపిన దాడుల్లో కనీసం 20 మంది మరణించారు. మృతుల్లో పిల్లలు, మహిళలు ఉన్నారని, వారిలో ఒకరు గర్భవతి అని ప్రభుత్వ మీడియా సంస్థ తస్నిమ్ తెలిపింది. డజన్ల కొద్దీ ఇతరులు గాయపడ్డారని భద్రతా అధికారి తెలిపారు.

### ప్రాంతీయ శాంతి, భద్రతకు ప్రత్యక్ష ముప్పు

యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి బహ్రెయిన్ 174 క్షిపణులను, 385 డ్రోన్లను కూల్చివేసింది. నెల రోజుల క్రితం ఇరాన్‌పై అమెరికా- యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి, తమ దేశాన్ని లక్ష్యంగా చేసుకున్న 174 ఇరాన్ క్షిపణులను, 385 డ్రోన్లను అడ్డుకుని, ధ్వంసం చేసినట్లు బహ్రెయిన్ సైన్యం తెలిపింది. పౌర మౌలిక సదుపాయాలు, ప్రైవేట్ ఆస్తులను లక్ష్యంగా చేసుకోవడానికి డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడాన్ని 'అంతర్జాతీయ మానవతా చట్టాన్ని, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఘోరంగా ఉల్లంఘించినట్లు అని, ప్రాంతీయ శాంతి, భద్రతకు ప్రత్యక్ష ముప్పు అని సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ విషయాన్ని బహ్రెయిన్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ధృవీకరించింది.



## తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

**(వి.వెంకటేష్, ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 28**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ఆటో డ్రైవర్లకు బాటసారులకు చిరు వ్యాపారస్తులకు సమయం 12 గంటలకు నుంచి మధ్యాహ్నం 1 30 గంటలకు వరకు అంబలి పంపిణీ చేయడం అయినది ఎండలకు ప్రజల దాహాన్ని తీర్చిన వాకర్స్ సభ్యులు కు ధన్యవాదాలు పలువురు ప్రజలు తెలిపారు అంబలి పంపితే 2వ రోజు దాత కీర్తిశేషులు హరి కిసాన్ సోనీ కుటుంబ సభ్యుల సాకారంతో అంబలి పంపిణీ చేయడం అయినది. దాతల సహకారంతో ప్రతిరోజు అంబలి పంపిణీ ఉంటుందని ఈరోజు అంబలితోపాటు జిలేబి కారా పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమం లో నాయకులు, రంగ, రామన్న, గెల్లి జయరాం, గరిగే రాజ్ కుమార్, ముత్తె వెంకట్ రాజం, మాదరబోయిన రాజేందర్, నాగుల లింగయ్య, తిప్ప శ్రీనివాస్, కందుల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు



# కమీషన్ల కోసమే బల్దియా టెండర్ల రద్దు

- కాంగ్రెస్, బిజెపి ఒకటై టెండర్లను రద్దు చేశాయి
- సిపిఐ నేతలు సురేందర్ రెడ్డి, రాజు

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 28**

కరీంనగర్ నగరపాలక సంస్థలో ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం విలీన గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం 50 కోట్లు నిధులు మంజూరు చేసి టెండర్లు కూడా పిలిచిందని టెండర్లు ఆన్లైన్ లో వేశారని వాటిని గుట్టు చప్పుడు కాకుండా మొన్న రాత్రి రద్దు చేయడం వెనుక ఉన్న మర్మం ఏమిటో చెప్పాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. బల్దియాలో రద్దయిన టెండర్లను పునరుద్ధరించాలని కోరుతూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయ ప్రధానగేటు ముందు శనివారం నిరసన, ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం ఎన్నికలు జరుగక ముందు ప్రభుత్వం విలీన గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ ఇతర మౌలిక వసతులను కల్పించేందుకు 50 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. వీటితో దాదాపు 87 అభివృద్ధి పనులను చేపట్టేందుకు గత సంవత్సరం సిడిఎంఏ పరిపాలన అనుమతి ఇచ్చిందని తెలిపారు. అయితే కొత్తగా ఏర్పడ్డ పాలకవర్గం కమిషన్ల కోసం విలీనమైన గ్రామాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక్కటై టెండర్లను రద్దు చేపించడం సిగ్గుచేటు అన్నారు. కమీషన్ల కోసం తప్ప ప్రజల అభివృద్ధిపై మంత్రులకుప ట్టింపు లేదని వారు విమర్శించారు. మేము అధికారంలోకి వచ్చాం మా మార్క్ చూపిస్తామని కారు కూతలు కూసిన బండి సంజయ్ అవినీతికి ఆద్యం పోస్తున్నాడని చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్ చొరవ తీసుకుని టెండర్ల రద్దు ప్రక్రియను వెనక్కు తీసుకోవాలన్నారు. టెండర్ల రద్దు కోసం కాంగ్రెస్, బిజెపి కార్పొరేటర్లు సంతకాల సేకరణలు చేసి అధికారులను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఇంత దిగజారుడుతనానికి కాంగ్రెస్, బిజెపి పార్టీలుదిగడం సిగ్గుమాలిన చర్య అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లు చీకటి ఒప్పందం చేసుకొని విలీన గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ప్రజలు వీరిని విలీన గ్రామాల్లోకి వస్తే నిలదీయాలనికోరారు. కరీంనగర్ లో టెండర్లపై ఇంత వివాదం జరుగుతుంటే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎందుకు నోరు మెదపడం లేదని వారు ప్రశ్నించారు. టెండర్లను యధావిధిగా ఉంచి ఓపెన్ చేసి కాంట్రాక్టర్లకు పనులు ఇచ్చి పనులు ప్రారంభించాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని, మంత్రుల చీకటి ఒప్పందాన్ని విలీన గ్రామాల ప్రజలకు కరపత్రం ద్వారా తెలియజేస్తామని విలీన గ్రామాల ప్రజలను ఆందోళనలకు సిద్ధం చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజులు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర కార్యవర్గ సభ్యులు మామిడిపల్లి హేమంత్ బాకం అంజన్న కండే అజయ్ మార్క శ్రీనివాస్ గౌడ్ రమేష్ ఎల్లయ్య రాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి పరియావర్ణ ప్రేమికుడు కోలా రవీందర్

**కొంపల్లి, మార్చ్ 28 (ప్రజా తీర్పు)**

జిహెచ్ఎంసి పరిధిలోని కొంపల్లి సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ వద్ద ఆందోళనకర పరిస్థితి నెలకొంది. రోడ్లపై నిర్లక్ష్యంగా పడేసిన చెత్తలో ఉన్న ప్లాస్టిక్ కవర్లను పశువులు తింటూ తీవ్ర ప్రమాదానికి గురవుతున్నాయి. ఇది కేవలం జంతువుల ఆరోగ్యానికే కాదు, ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారుతోంది. ప్రజలు అవగాహన లేకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వల్ల పరిసరాలు కలుషితమవుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు జంతువులకు ప్రాణహానికరమై, పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తున్నాయి. ఇలాంటి చర్యలు చట్ట విరుద్ధం మాత్రమే కాకుండా, ప్రమాదకరమైనవిగా కూడా గుర్తించాలి. అందువల్ల, స్థానిక ప్రజలు బాధ్యతతో వ్యవహరించి చెత్తను క్రమబద్ధంగా డస్ట్‌బిన్‌లలో వేయాలి. అలాగే, చెత్తను రోడ్లపై వేస్తున్న వారిని గుర్తించి జిహెచ్ఎంసి అధికారులు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి. పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ సహకరించడం అత్యవసరం.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 28.**



శనివారం మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న పోషకాహారం, భోజన నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, సమతుల ఆహారం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నారులకు మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీవో మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శ్రీరామ భజన మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ సతీమణి రమాదేవి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్( మార్చ్ 28**

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తిలో ఉన్న శ్రీ రామ భజన మందిరాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, వారి సతీమణి శ్రీమతి రమాదేవి, కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీరామునికి ప్రత్యేక ప్రార్థనలు చేసి, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. శ్రీరామనవమి పర్వదినం ప్రజల జీవితాల్లో శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే దంపతులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో స్వాములు, కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు,



## తంగళ్లపల్లిలో 23 లక్షలతో సీసీ రోడ్డు పనులు

### పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచ్

**(కోహెడ, మార్చి 28 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో 23 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల జయరాజ్, సర్పంచ్ బోయిని సంపత్ లు శనివారం టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామ అభివృద్ధి కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఈ నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ విద్యార్థులకు ఉత్తమ వేదికగా నిలిచిన “ప్రాణా-2026”

**(శరత్ రావు, ప్రజాతీర్పు, కరీంనగర్ బ్యూరో ) మార్చి 28**

భవిష్యత్ వైద్యుల ప్రతిభను వెలికితీసేందుకు, వైద్య విద్యార్థులలో విజ్ఞానాన్ని విస్తరించేందుకు నిర్వహించిన “ప్రాణా--2026” అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కాన్ఫరెన్స్ శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అదనపు డీఎంఈ డాక్టర్ వి. రాజలింగం (ఎంఎస్, ఆఫ్తాల్మాలజీ) హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. వైద్య రంగంలో జరుగుతున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా నైతిక విలువలను పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాబోయే వైద్యులు కేవలం చికిత్స చేసే డాక్టర్లుగా కాకుండా, పరిశోధకులు, నాయకులుగా ఎదగాలని సూచించారు. అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చుకోవాలని, ఏ విషయాన్నైనా యథాతథంగా అంగీకరించకుండా దాని వెనుక ఉన్న కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. చిన్న పరిశోధన ప్రాజెక్టులు కూడా భవిష్యత్‌లో గొప్ప ఆవిష్కరణలకు దారితీస్తాయని తెలిపారు. టెక్నాలజీ వినియోగం, సమర్థమైన కమ్యూనికేషన్, పేషెంట్ సెంట్రిక్ దృక్పథం వైద్య వృత్తిలో కీలకమని ఆయన అన్నారు. “మంచి వైద్యుడు వ్యాధిని మాత్రమే చికిత్స చేస్తాడు, గొప్ప వైద్యుడు మాత్రం రోగిని సంపూర్ణంగా చూసుకుంటాడు” అని వ్యాఖ్యానించిన ఆయన, ఎంబీబీఎస్ విద్యార్థులు వృత్తి నైతికత, నిజాయితీ, పారదర్శకత, రోగుల పట్ల గౌరవం వంటి విలువలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతిమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పిమ్స్) ఆధ్వర్యంలో “జుఇజూశ్రీశీతీవ -- జుఇజూఖఅ -- జుఇఎవశ్రీ” నినాదంతో నిర్వహించిన ఈ సదస్సు విద్యార్థుల్లో విశేష స్పందనను రాబట్టింది. వివిధ మెడికల్ విభాగాలకు చెందిన నిపుణులు పాల్గొని తాజా వైద్య పరిజ్ఞానం, పరిశోధనలపై అవగాహన కల్పించారు. సదస్సులో భాగంగా విద్యార్థులు పేపర్ ప్రెజెంటేషన్లు, పోస్టర్ ప్రదర్శనలు, క్లినికల్ చర్చల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు డా. బోయినిపల్లి హారిణి, డా. బోయినిపల్లి హసిని, ప్రిన్సిపాల్ డా. పి.ఎల్. జాన్ ఇస్రాయెల్ మాట్లాడుతూ, “ప్రాణా--2026” వంటి కార్యక్రమాలు భవిష్యత్ వైద్యులకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఏఓ రామచందర్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డా. సి.ఎన్. ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డా. కిషన్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రసాద్ రావు, పీడియాట్రిక్స్ హెచ్ఓడీ డా. అమిత్, డా. ప్రణయ్, డా. సంధ్యా, సీనియర్ డాక్టర్ జగన్మోహన్ రావు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, సీనియర్ వైద్యులు, సిబ్బంది మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సు మొదటి రోజు వైద్య విద్యార్థులకు విజ్ఞానం, అనుభవం, నైపుణ్యాలను పెంపొందించే సమర్థ వేదికగా నిలిచింది.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పిట్టల మనోహర్ ఎన్నిక

**వేములవాడ, మార్చి 28 (ప్రజాతీర్పు)**



వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పిట్టల మనోహర్ ఎన్నికయ్యారు శనివారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మొత్తం 116 మంది న్యాయవాదులు ఓటు హక్కులు వినియోగించుకున్నారు ఉపాధ్యక్షుడిగా శంకర్, ప్రధాన కార్యదర్శిగా బాలు కృష్ణ, జాయింట్ సెక్రటరీగా శ్రీనివాస్, స్పోర్ట్స్ సెక్రటరీ కర్ణ ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు

# మితిమీరిన వేగంతోనే రోడ్డు ప్రమాదాలు

### మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్

**(వి,వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 28**

ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి... బాధ్యతాయుతంగా వాహనాలు నడిపినప్పుడే ప్రమాదాల నివారణ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచన మంచిర్యాల జిల్లా నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ‘అరైవ్ అలైవ్’ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల నస్పూర్ పట్టణంలోని ఎంఎం గార్డెన్‌లో మంచిర్యాల రూరల్ సీఐ గోపతి రవీందర్, ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్’ ఫేజ్-03 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు,సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, రేడియంట్ స్కూల్ మరియు మార్టిన్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ, మాట్లాడుతూ రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు.రోడ్డు,ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని తెలిపారు ముఖ్యంగా డ్రైవర్లు దూర ప్రాంతాలకు ప్రయాణించే సమయంలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, అలసటతో డ్రైవింగ్ చేయరాదని,నిద్ర సమస్య ఉంటే తప్పనిసరిగా రెండు మూడు గంటలు విశ్రాంతి తీసుకుని మళ్లీ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు.వేగ,పరిమితులను పాటించడం,సీటుబెల్ట్ ధరించడం,డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం,మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు. గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా,వేలాది మంది వికలాంగులుగా మారారని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గత సంవత్సరం 152 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, ఇందులో 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల వారే ఎక్కువగా ఉన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణానికి కారణమైతే అది హత్యతో సమానమని ఆయన అభిప్రాయపడ్డారు.రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఉన్న వారిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘రాహవీర్’ పథకం ద్వారా రూ.25,000 నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తామని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు సురక్ష కంటి వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ అభిషేక్ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రూరల్ సీఐ గోపతి రవీందర్,సీసీసీ నస్పూర్ ఎస్సై మేకల ప్రశాంత్,నస్పూర్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు సదానందం, మంచిర్యాల లారీ అసోసియేషన్ అధ్యక్షుడు హుస్సేన్, డ్రైవర్లు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కోటి ఇండ్లపై సోలార్ వ్యవస్థ ఏర్పాటే మోదీ సర్కార్ లక్ష్యం

- విద్యుత్ కొనే స్థాయి నుండి అమ్మే స్థాయికి రావాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 28**




రాష్ట్రంలోని వార్డు మెంబర్ మొదలు సర్పంచ్, కౌన్సిలర్ మొదలు కార్పొరేటర్ వరకు ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి తమ ఇండ్లపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఆదర్శంగా నిలవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కోటి ఇండ్లపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే మోదీ సర్కార్ లక్ష్యమన్నారు. అందుకోసం రూ.75 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ సోలార్ వ్యవస్థపై పూర్తిస్తాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన నివాసంపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకున్నారు. శనివారం ఉదయం టీజీరెడ్కో అధికారులు, డిస్ట్రిబ్యూటర్ తో కలిసి సోలార్ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు రూపొందించిన 'ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన" కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు తన ఇంటిపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దేశంలోని కోటి ఇండ్లపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసి ఉచితంగా విద్యుత్ ను అందించాలనే లక్ష్యంతో "పీఎం సూర్య ఘర్ -- ముఫ్త్ బిజిలీ యోజన" పథకాన్ని 2024 ఫిబ్రవరి 15న ప్రవేశపెట్టినం. ఈ సోలార్ ప్యానల్ ద్వారా ఒక్కో ఇంటికి నెలకు 300 యూనిట్లు వరకు ఉచితంగా విద్యుత్ ను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 75 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించినట్టు తెలిపారు.

తొలుత ప్రజాప్రతినిధులంతా తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకుని ఆదర్శంగా నిలవాలని మోదీ పిలుపునిచ్చారు. సోలార్ వ్యవస్థపై అవగాహన కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. 2024లో ఈ పథకం ప్రవేశపెట్టినా ఇంతవరకు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటున 5 నుండి 7 వేల కుటుంబాలు సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకునేందుకు సరిపడా కేంద్రం నిధులు కేటాయించినట్టు మంత్రి సంజయ్ తెలిపారు. ఒక్కో ఇంటిపై సోలార్ సిస్టమ్స్ ఏర్పాటుకు అయ్యే వ్యయంలో 30 వేల నుండి 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ ను కొనుగోలు చేసే స్థాయి నుండి అమ్మే స్థాయికి రావాలన్నది మోదీ ఆకాంక్ష అన్నారు. రైతులు, సామాన్య ప్రజలంతా ఈ సోలార్ వ్యవస్థను వాడుకుని కరెంట్ ను కొనే స్థాయి నుండి అమ్మే స్థాయికి రావాలని కోరుతున్నా.

పేద ప్రజలకు కూడా భారం కాకుండా సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకుంటే... 80 శాతం వరకు లోన్ వస్తుంది. అది కూడా వాయిదాల పద్దతిలో చెల్లించే అవకాశముందని అన్నారు.అలాగే వ్యవసాయంలో సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించి ఆదాయాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు సంజయ్ వివరించారు. ఈ పథకం ద్వారా తెలంగాణలో 1800 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని టిజి - రెడ్కో సంస్థ లక్ష్యం పెట్టుకుంది. రైతులు, రైతు సంఘాలు, సహకార సంఘాలు, గ్రామ మండల సమాఖ్యలు ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఇప్పటి వరకు కరీంనగర్ లో 46, సిరిసిల్లలో 17 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. 63 ఆమోదం ఆమోదం పొందాయి. రైతులు తమ పొలాలకు అవసరానికి మించి అదనపు విద్యుత్ ను ఉత్పత్తి చేస్తే డిస్కంలకు విక్రయించి ఆదాయం కూడా పొందవచ్చు. పెద్ద ఎత్తున రైతులు ముందుకొచ్చి ఈ పథకాన్ని వినియోగించుకోవాలని మంత్రి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.



## టీజీ ఆర్ఎస్ జెసి పాఠశాల ఆవరణలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 28**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తాళ్ళగురజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీజీ ఆర్ఎస్ జెసి పాఠశాల మరియు కళాశాల ఆవరణలో టిబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు స్తానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.ఇవాశీజలీన అక్కడ హాజరైన విద్యార్థులతో మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణ కై వ్యాధి గురించి అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. క్షయవ్యాధి వ్యాప్తి చెశీదకుండా తగిన జాగ్రతలు పాటించాలని దీంట్లో భాగంగా పోస్టర్లని అవగాహన కొరకు విడుదల చేసి పాఠశాలలో ఆవిష్కరించారు మరియు అక్కడ ఉన్న విద్యార్థులతో పాఠశాల సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు, ఎక్స్ రే పరీక్ష ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆమె విద్యార్థులకు తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో పాఠశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, స్టాఫ్ నర్సు సంగీత,డివిజన్ క్షయవ్యాధి సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్, క్షయవ్యాధి విజిటర్ గంగబోయిన వెంకటేశం,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ మల్లిక, ఏఎన్ఎం, చంద్రకళ, తదితరులు సేవలందించారు.

## మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ రజిని ఆత్మహత్యయత్నం

- కారకుల పై చర్యలు తీసుకోవాలి.
- డా.గౌరీ శంకర్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 28**

వైద్య, ఆరోగ్య శాఖలో మెదక్ జిల్లా వెల్దుర్తి పీహెచ్సి నందు విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ రజిని,అధికారుల ఒత్తిడి మరియు పనిభారాన్ని తట్టుకోలేక నిన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ లో అందుబాటులో ఉన్న షుగర్ మాత్రలు అధిక మోతాదులో వేసుకొని ఆత్మహత్యనికి పాల్పడింది ఈ ఘటన పై ఎన్, హెచ్,ఎం,జేఏసీ జనరల్ సెక్రటరీ శశికాంత్, ట్రెజరర్ మధుబాబు,ప్రశాంతి,తులసి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశం తదితరులు మంచిర్యాల జిల్లా వారు స్పందిస్తూ రజిని ఆత్మహత్యాయత్నానికి కారకులైన మెడికల్ ఆఫీసర్ మరియు సంబంధిత అధికారుల పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై అధిక పని భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు వేతనాలు సరైన సమయానికి అందక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఉద్యోగులను అధికారులు మోపుతున్న పని భారంతో మరింత మానసిక వేదనకు గురి ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, ఎన్,హెచ్, ఎం,ఉద్యోగులంతా ఐక్యంగా ఎన్,హెచ్,ఎం, జేఏసీ తో ఉంటూ ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొని ఉద్యోగులకు బాసటగా నిలవాలని జిల్లా ఎన్ హెచ్ ఎం జేఏసీ కో ఆర్డినేటర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు

## అవాస్తవ ఆరోపణలు మానుకోవాలి : వైద్యుల అంజన్ కుమార్

**( శరత్ రావు, ప్రజాతీర్పు, కరీంనగర్ బ్యూరో) మార్చి 28**



"పచ్చకామెర్లోనికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది అన్న చందంగా, ఈ రోజు అవినీతి పరులు కూడా నీతి మంతులుగా వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉంది" అని 26వ డివిజన్ కార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. యూఐడిఎఫ్ నిధుల టెండర్లు రద్దు చేయబడ్డాయంటూ, అందులో మంత్రి పొన్నం ప్రభాకర్ పేరును ప్రస్తావిస్తూ మాజీ మేయర్ సర్ధార్ రవీంధర్ సింగ్ చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఈ మేరకు స్పందించారు. గత కొన్ని రోజులుగా పత్రికల్లో వస్తున్న యూఐడిఎఫ్ నిధుల రద్దుపై వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. సంబంధిత నిధులు లేదా టెండర్ల విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. నిధులను రద్దు చేయాలని లేదా టెండర్లను నిలిపివేయాలని మంత్రి ఎక్కడా సూచించలేదని వెల్లడించారు. కొత్తగా విలీనం అయిన గ్రామాల డివిజన్లు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని మాత్రమే మంత్రి సూచించారని తెలిపారు. పలువురు కార్పొరేటర్లు తమ డివిజన్ల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపించాలని కూడా సూచనలు చేశారని చెప్పారు. అయితే, అనవసర రాజకీయ ప్రయోజనాల కోసం మంత్రి పేరును లాగుతూ ఆరోపణలు చేయడం తగదని ఆయన హెచ్చరించారు. సర్ధార్ రవీంధర్ సింగ్ తన ప్రవర్తన మార్చుకోవాలని, నిరాధార ఆరోపణలు కొనసాగిస్తే సహించబోమని స్పష్టం చేశారు. మేయర్ ఎన్నికల సమయంలో మాజీ మేయర్ పాత్ర, ఆయన రాజకీయ వైఖరి నగర ప్రజలకు తెలిసిందేనని విమర్శించారు. బీజేపీతో కుమ్మక్కై వ్యవహరించిన విధానం కూడా ప్రజల్లో చర్చనీయాంశమైందని పేర్కొన్నారు. "మీ సైలెంట్ రాజకీయాలు ప్రజలకు తెలిసిపోయాయి... సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



## వేములవాడ పరిధిలో గంజాయి సాగు, వ్యక్తి అరెస్టు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 28:**

వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారం గ్రామ శివారులో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అచ్చే లాల్ అనే వ్యక్తి గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు వెంటనే స్పందించిన ఎస్సై శ్రీనివాస్ గారు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. తదనంతరం కేసు నమోదు చేసి, ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గారు నిందితుడిని రిమాండ్కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఏ. శ్రీనివాసులు గారు గంజాయి మొక్కలను స్వాధీనం పరుచుకున్న ఎస్సై శ్రీనివాస్, పిసి మహిపాల్, పిసి సంతోష్ మరియు హోంగార్డ్ ఆనంద్లను అభినందించారు. గంజాయి మొక్కలను సాగు చేయడం, గంజాయి ని రవాణా చేయడం, విక్రయించడం లేదా వినియోగించడం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయబడినది. అలాగే, ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందజేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ప్రజలకు విజ్ఞప్తి చేయబడినది.

# ఆర్టీసీ సమస్యలపై మంత్రి పొన్నం ముఖాముఖీ

- పాల్గొన్న ఆదిలాబాద్ కరీంనగర్ ఖమ్మం జిల్లాల ప్రజా ప్రతినిధులు
- అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- మంత్రి పొన్నం ప్రభాకర్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చి 28**



మహా లక్ష్మీ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగడంతో నియోజకవర్గాల వారిగా కావాల్సిన మౌలిక సదుపాయాలు, కొత్త బస్సులు, బస్ స్టేషన్ ల అభివృద్ధి , కొత్త రూట్లు, బస్ డిపో ల అవసరాల పై మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నారు. మూడవ రోజు అదిలాబాద్ కరీంనగర్ ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో అసెంబ్లీ కమిటీ హాల్ -1 లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చెన్నూరు నియోజకవర్గంలో బస్ స్టేషన్ అభివృద్ధితో పాటు కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని మంత్రి వివేక్ వెంకట్ స్వామి సూచించారు. సింగరేణి ఏరియా లో కార్మికులకు ఇబ్బందులు లేకుండా గతంలో నడిచిన రూట్లతో పాటు అదనపు రూట్ లలో నడిపించాలని కోరారు. కోరుట్ల నియోజకవర్గంలో మెట్పల్లి కోరుట్ల బస్ స్టేషన్ లను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంత్రి పొన్నంకు విజ్ఞప్తి చేశారు. మొగిలిపేట ప్రధాన రహదారిపై బస్సులు ఆగేలా చూడాలని, మండలాల వారిగా హైదరాబాద్ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ఆత్మకూరుకు 8 ట్రిప్పులు నడిచేవని ఇప్పుడు 4 మాత్రమే నడుస్తున్నాయని వాటి సంఖ్య పెంచాలని కోరారు.కోరుట్ల పట్టణంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద బస్సులు ఆగాలని కోరారు. దక్షిణ కాశీగా పిలువబడే వేములవాడకు అన్ని జిల్లాల నుండి కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. వేములవాడకు సిరిసిల్ల కోరుట్ల జగిత్యాల మెట్పల్లి డిపో ల నుండి బస్సులు పెంచాలని సూచించారు. వేములవాడ , చందుర్తి బస్ స్టేషన్ లను మోడర్న్ స్టేషన్లు గా అభివృద్ధి చేయాలని కోరారు. కథలాపూర్ మండలం రాజారాం తండా, కథలాపూర్ కొండాపూర్ వరకు , గంభీర్ పూర్ వరకు వస్తున్న బస్సులను మోత్కూరు , గోవిందపూర్, వరకు సర్వీసులు పెంచాలని కోరారు. చందుర్తి నుండి మర్రిమడ్ల వరకు బస్సులు నడపాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో వేములవాడ నుండి ముంబై కి నడుస్తున్న బస్సుల వల్ల ఎంతో ఉపయోగశీ ఉందని అన్నారు. రుద్రంగి కొనరావుపేట బస్ స్టేషన్లు అభివృద్ధి చేయాలని కోరారు. మేడిపల్లి మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మించాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ లో ఇప్పటికే 1.5 కోట్లతో నిర్మించామని దానికి మరిన్ని నిధులు కేటాయిస్తే ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. అక్కడే ఉన్న ఆర్టీసీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. రాచపల్లి - నాగంపేట రూట్ లో బస్సులు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి జిల్లా చిరకాల స్వప్నం బస్సు డిపో మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే విజయరమణరావు ధన్యవాదాలు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా డిపో పనులు పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. పెద్దపల్లి నుండి హైదరాబాద్ , హనుమకొండ కి కొత్త బస్సులు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. తమ నియోజకవర్గంలో కొమురవెల్లి అధికముగా వెళ్తుంటారని ఓదెల నుండి కొమురవెల్లి కి ప్రత్యేక బస్సు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థ లో ఉన్న సుల్తానాబాద్ బస్ స్టేషన్ ను నిర్మించాలని కోరారు. కరీంనగర్ - బస్ డిపో నుండి శ్రీరాంపూర్ కి బస్సులు వేయాలని కోరారు.రామగుండంలో అప్పట్లో సిటీ బస్సులు ఉండేవని ఇప్పుడు తొలగించడం వల్ల సింగరేణి లో ప్రధాన పట్టణం ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో కొత్త రూట్లలో బస్సులు నడిపించాలని సూచించారు. గోదావరిఖని ఆర్టీసీ ఖరీదైన స్థలంలో డిపో నుండి వేలన్నీ నిర్మించి ముందు వైపు షాపింగ్ మాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. రామగుండం, ఎన్టీపీసీ లలో మినీ బస్ స్టేషన్లు నిర్మించాలని కోరారు. 15 కొత్త బస్సులు కావాలని కోరారు. చొప్పదండి ఆర్టీసీ కాంపౌండ్ వాల్ కొంత రోడ్డుకు ఇస్తే ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. కోడిమ్యాల బస్ స్టేషన్ పనులు ప్రారంభించాలని సూచించారు. విద్యార్థుల స్కూల్ సమయంలో అదనంగా బస్సులు నడపాలని విజ్ఞప్తి చేశారు. ఖానాపూర్ నియోజకవర్గంలో జగిత్యాల నుండి కడెం బస్సులు నడిపించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సూచించారు. ఆదిలాబాద్ , కరీంనగర్ , హైదరాబాద్ కి బస్సులు పెంచాలన్నారు. ఉట్నూరు ఆదిలాబాద్ మధ్య బస్సులు నడిపించాలని ఉట్నూరు ఆర్టీసీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. నిజాం కాలంలో నిర్మించిన ఆసిఫాబాద్ పురాతన బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. బస్ స్టేషన్ లో ఫ్లాట్ ఫాం సంఖ్య పెంచాలని కోరారు. 5 పల్లె వెలుగు బస్సులు గ్రామాలకు నడపాలని కోరారు. నియోజకవర్గం నుండి వేములవాడ , కొండగట్టు కి ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు. ఆర్టీసీ పెట్రోల్ బంకు ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. బోథ్ లో చాలా రూట్ లలో బస్సులు బంద్ అయ్యాయని కొత్త రూట్ లలో బస్సులు నడిపించాలని కోరారు. ఇచ్చోడ బస్ స్టేషన్ 18 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉందని దానిని అభివృద్ధి చేయాలని కోరారు. సిరికొండ తలైగూడ కరంజీ నిగ్నె వధురు కుంతల మీదుగా బస్సులు నడపాలని సూచించారు. 2027 జూన్ లో పుష్కరాలు సమీపిస్తుండటంతో బాసర లో బస్ స్టేషన్ ఆధునీకరించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ విజ్ఞప్తి చేశారు.ఫ్లాట్ ఫామ్ పెంచాలని ,టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. ఉబెర్ బస్ స్టేషన్ లో సీసీ వేయాలని కోరారు. భైంసా నుండి పోహ్రాద్ బస్సులు నడపాలన్నారు. సిర్పూర్ కాగజ్ నగర్ లో బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని రోడ్లతో సంబంధం లేకుండా మారుమూల ప్రాంతాల్లో బస్సులు నడపాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ విజ్ఞప్తి చేశారు. అశ్వారావుపేటలో కవడిగుండ్ల, గుమ్మడవల్లికి దశాబ్దకాలం తర్వాత బస్సులు రావడం పట్ల ఎమ్మెల్యే ఆది నారాయణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దమ్మపేట బస్ స్టేషన్ శిథిలావస్థలో ఉండడంతో దానిని 60 లక్షలు మంజూరయ్యాయనీ త్వరగా పనులు ప్రారంభించాలని కోరారు. భద్రాచలం వెళ్లడానికి విజయవాడ కొత్తగూడెం నుండి కాకుండా ఆల్టర్నేటివ్ రూట్ లో బస్సులు నడపాలని సూచించారు. పినపాక నియోజకవర్గంలో గుండారం మండలంలో రాష్ట్రంలోనే అత్యంత మారుమూల ప్రాంతమని అక్కడ మధ్యాహ్నం సమయంలో అదనంగా బస్సులు నడపాలని కోరారు. మణుగూరు సింగరేణి ప్రాంతంలో లక్ష జనాభా ఉందని అక్కడ బస్ డిపో కి అదనంగా బస్సులు కావాలని కోరారు. నియోజకవర్గం లో అదనంగా బస్సులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లందు నియోజకవర్గంలో అదనంగా బస్సులు నడపాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. వైరా నియోజకవర్గం నాలుగు రాష్ట్రాలకు సరిహద్దుల్లో ఉందని అదనంగా బస్సులు వేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు. మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల వారిగా మంత్రులు ,ఎమ్మెల్యేలు ఇచ్చిన వినతులు స్వీకరించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అన్ని జిల్లాలో నియోజకవర్గాల వారిగా ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని బస్ స్టేషన్లలో టాయిలెట్స్ , మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. బస్ స్టేషన్ అభివృద్ధిలో ఆర్టీసీ తో ఎమ్మెల్యేలు తమ ఫండ్స్ ద్వారా సహకరించాలని కోరారు. కొత్తగా వస్తున్న బస్సులు అవసరశీ ఉన్నచోటికి పంపిస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రూటులో బస్సులు పంపించడానికి యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులతో లు ఆర్టీసీ అధికారులు ప్రజాసంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వహిస్తే ఆ చర్యలు తప్పవని హెచ్చరించారు. సమీక్షా సమావేశంలో కరీంనగర్ ఆదిలాబాద్ ఖమ్మం ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్ డాక్టర్ సంజయ్ కుమార్ కౌశిక్ రెడ్డి డాక్టర్ మేడిపల్లి సత్యం మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ విజయ రమణరావు వెడ్మా బొజ్జు కోవా లక్ష్మీ అనిల్ జాదవ్ రామారావు పటేల్ పాల్వాయి హరీష్ బాబు పాయం వెంకటేశ్వర్లు రాందాస్ నాయక్ జారే ఆది నారాయణ కోరం కనకయ్య ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ఈడిలు ఆర్ఎం లుఇతర అధికారులు పాల్గొన్నారు.



## వాసవీ కన్యకా పరమేశ్వరి, శివాలయానికి స్థలం దానం

- ప్రొద్దుటూరి వెంకటేష్ గుప్తా శోభారాణి.
- స్థల దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన స్థానిక ప్రజలు.

**బోడుప్పల్, మార్చ్ 28 (ప్రజాతీర్పు):**

సుమారుగా దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న శ్రీ కన్యకా పరమేశ్వరి, శివాలయ నిర్మాణం కోసం మాజీ కార్పొరేటర్ ప్రొద్దుటూరి వెంకటేష్ గుప్తా శోభారాణి దంపతులు ఇచ్చిన మాట ప్రకారం వాసవీ నగర్ పార్క్ ప్రక్కన ఉన్న సుమారు 280 గజాల తమ సొంత స్థలాన్ని ఆలయ నిర్మాణం కోసం ఇస్తున్నట్లు ఆరు కాలనీల జన సమూహం కరతాలధ్వనుల మధ్య ఘనంగా ప్రకటించి ఆ దైవ కార్యక్రమానికి నాంది పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా కాలనీవాసులు ఐక్యమత్యంగా ఉండి దైవ భక్తితో, సేవాభావంతో ఆలయ నిర్మాణంలో భాగస్వామ్య కావాలని పిలుపునిచ్చారు. ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాసవీ నగర్, మల్లయ్య నగర్ అనుశ్రీ నగర్, సాయి అనుశ్రీ నగర్, (సాయి లక్ష్మి నగర్ )గాయత్రి హిల్స్, సప్తగిరి హిల్స్ తదితర కాలనీల అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొనే ఆలయ నిర్మాణంలో పాల్గొంటామని హామీ ఇస్తూ అత్యంత గొప్ప మనసుతో ఆలయ నిర్మాణం కోసం ఎంతో విలువైన స్థలాన్ని దానం చేసిన స్థల దాతలు ప్రొద్దుటూరి వెంకటేష్ గుప్తా శోభారాణి దంపతులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## డి ఏచ్ పి స్ జిల్లా కార్యదర్శి గా కనుకుంట్ల శంకర్ ఏకగ్రీవ ఏన్నిక

**సిద్ధిపేట, మర్చి 28 (ప్రజా తీర్పు)**



భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) అనుబంధ ప్రజా సంఘం దళిత హక్కుల పోరాట సమితి(డి ఏచ్ పి స్) సిద్దిపేట జిల్లా కార్యదర్శి గా కనుకుంట్ల శంకర్, అధ్యక్షులు గా బోనగిరి రూపేష్ లు ఏకగ్రీవంగా ఏన్నికయ్యారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా 2వ మహా సభ హుస్నాబాద్ పట్టణంలో అనబెరీ-సింగిరెడ్డి అమరుల భవనంలో ఈ మహా సభకు ముఖ్యఅతిథిగా డి ఏచ్ పి స్ రాష్ట్ర కార్యదర్శి మారుపక అనిల్ కుమార్ హాజరయ్యారు.ఈ మహా సభలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా నూతనంగా ఏన్నుకోబడిన కార్యదర్శి కనుకుంట్ల శంకర్,అధ్యక్షుడు బోనగిరి రూపేష్ మాట్లాడుతూ...జిల్లా దళితులపై జరుగుతున్న దాడులపై అలాగే పాలక ప్రభుత్వ లు అవలంబిస్తున్న దళిత వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ మహాసభలో 5 మంది సభ్యులు అనగా కనుకుంట్ల శంకర్, బోనగిరి రూపేష్, బోనగిరి శంకర్, బిచాల శ్రీనివాస్, బోనగిరి శ్రవణ్ లు ఆఫీసు బేరర్స్ గా,15 మంది తో నూతన కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది, మా ఎన్నికకు సహకరించిన సీపీఐ జిల్లా ,రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## రాజీ మార్గం రాజ మార్గం

- లోక్ అదాలత్ ద్వారా వన్ టైం సెటిల్మెంట్ చేసుకోవాలి
- జిల్లా జడ్జి కే.సాయి రమాదేవి,

**సిద్దిపేట, మర్చి 28 (ప్రజా తీర్పు)**

శనివారం జిల్లా కోర్టు హాల్లో జిల్లా జడ్జి లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించి లోక్ అదాలత్ ల ద్వారా పరిష్కరించుకోవడానికి వీలున్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాలు తదితర కేసులను కక్షిదారుల సమ్మతితో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గం రాజ మార్గం అని, సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బాధ లేకుండా లోక్ అదాలత్ ద్వారా వెంటనే పరిష్కరించుకునేందుకు అవకాశం ఉన్నదని తద్వారా కక్షిదారుల సమయం వృధా అవ్వడమే కాకుండా లబ్ధి కూడా సత్వరమే జరగడంతో లబ్ధి కోసం నిరీక్షించాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ సంవత్సరం నిర్వహిస్తున్న ఈ మొదటి లోక్ అదాలత్ కార్యక్రమం కోసం జిల్లా కోర్టులో ఏడు బెంచ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే హుస్నాబాద్, గజ్వేల్, చేర్యాల కోర్టులలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కక్షిదారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు వాక్సినేషన్

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 28.**



జగిత్యాల పట్టణ మాతా శిశు హాస్పిటల్ లో హజ్ యాత్రికులకు వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం మెడికల్ కళాశాల నిర్మాణ పనులను,ఇటీవల ప్రారంభించిన క్రిటికల్ కేర్ యూనిట్ హాస్పిటల్ ను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు తలమానికంగా మెడికల్ కాలేజీ విద్య వైద్యానికి హబ్ గా జగిత్యాల. గౌరవ ముఖ్యమంత్రి గారితో కలిసి పనిచేసి,మంత్రుల సహకారం తీసుకొని జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తా మెడికల్ కాలేజీ హాస్టల్ కోసం 27 ఎకరాల స్థలం జగిత్యాల నడిబొడ్డున కేటాయించడం జరిగింది 600 గదులతో 1000మంది విద్యార్థులకు అవసమైన వసతులకు హాస్టల్ నిర్మాణం. గత ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ పెండింగ్ బిల్లులు రాక పనులు నిలిపివేస్తే ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నీ కలిసి 41 కోట్లు మంజూరు తో పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. మెడికల్ కాలేజీ హాస్టల్ జూన్ వరకు,కాలేజీ సెప్టెంబర్ వరకు పూర్తి కానుంది అని అన్నారు. 230 కోట్ల తో 450పడకల ఆసుపత్రి మంజూరు అయింది. 60పడకల తో క్రిటికల్ కేర్ యూనిట్ సైతం ఇటీవల మంత్రి గారితో ప్రారంభించుకున్నాం అన్నారు. జగిత్యాల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అన్నారు. హజ్ యాత్రికుల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని,వారి ప్రార్థనలతో ప్రపంచం లో శాంతి చేకూరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ సుజాత, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, డా.విజయ్ రెడ్డి ,నవ ఆనంద్,నాయకులు మౌలానా ఉమర్ అలీ బేగ్ కాజ్మీ, సమీండ్ల శ్రీనివాస్, ఖాజిం అలీ, కౌన్సిలర్ కూతురు రాజేష్,నాయకులు పంబాల రాము ,శ్రీనివాస్, రవీందర్,సర్పంచ్ సతీష్,నాయకులు,వైద్య సిబ్బంది ,హజ్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నేను ఏ కార్యదర్శిని ఇబ్బందుల గురి చేయలేదు: ఎంపీఓ

- అనవసర ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు
- కొంతమంది కార్యదర్శులు ఎన్ని తప్పులు చేసినా సరిదిద్దుకున్న
- ఇదంతా ఓ కార్యదర్శి చేస్తున్న నాటకం

**ఎల్లారెడ్డిపేట, మార్చు 28 (ప్రజాతీర్పు)**



నేను ఏ పంచాయతీ కార్యదర్శిని ఇబ్బందులకు గురి చేయలేదని, నా మీద అనవసరమైన ఆరోపణ, నిందెలు వేసే చర్యలు మానుకోవాలన్నారు. ఇదంతా ఓ గ్రామానికి చెందిన కార్యదర్శి ఆడుతున్న నాటకం అని ఎల్లారెడ్డిపేట ఎంపీఓ జోగం రాజు శనివారం విలేకరులతో అన్నారు. నిన్నటి రోజు గుండారం గ్రామా పంచాయతీ కార్యదర్శి దేవరాజ్ అనే వ్యక్తి పంచాయతీ కార్యదర్శి సంఘం ముసుగులో పంచాయతీ కార్యదర్శులు అందరి సంతకాలను చేపిస్తూ మరి కొంతమంది పంచాయతీ కార్యదర్శులు లేకున్నా సింగారం గణేష్ అనే పంచాయతీ కార్యదర్శి ఫోర్జరీ చేయించి నా మీద తప్పుడు ఫిర్యాదు చేయించారని అన్నారు.ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా కలెక్టర్ అనుమతి లేకుండా ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిశీచి దేవరాజ్ పది లక్షల రూపాయలు గ్రామపంచాయతీ నిధికి జమ చేయకుండా దుర్వినియోగం చేసినట్లు సాక్షదారులు ఉన్నాయని అన్నారు. అలాగే ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీలో కోనేటి వంశం కు సంబంధించిన ఇద్దరు వంశస్తుల మధ్య వివాదం ఉంటే పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని వన్ సైడు ఆస్థి మార్పిడి చేసి లక్షల్లో డబ్బు డబ్బు దండుకున్నాడని తెలిపాడు. అదే కుటుంబంలోని ఇంకో వారసుడైన కోనేటి శీను అతని మీద ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయించిన నేటి వరకు ఎంపీడీవో సత్తయ్య అతని మీద యాక్షన్ తీసుకోకుండా కలెక్టర్కు రిపోర్టు పంపియకుండా ఎలా చూస్తూ అతనికి పరోక్షంగా సహకరిస్తుండని అన్నారు. మండలంలో కొంతమంది కార్యదర్శులు ఎన్ని తప్పులు చేసిన సరిదిద్దుకుంటూ తగు సూచనలు జాగ్రత్తలు తెలుపుతూ ఈరోజు నా పైన తప్పుడు ఆరోపణలు చేసి జిల్లా అధికార తిలక్ ఫిర్యాదు చేస్తారని కార్యదర్శులపై వ్యక్తం చేశారు. కొంతమంది కార్యదర్శులు సమయపాలన పాటించాలని తెలిపాను తప్ప ఎవరిని ఏం అనలేదు అన్నారు.విధి నిర్వహణలో సక్రమంగా ఉండాలని ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని కోరానే తప్ప ఎప్పుడూ కూడా వారిని మానసికంగా వేధించలేదని తెలిపారు. అలాగే కొంతమంది పత్రికలో పనిచేస్తున్న విలేకరులు పూర్తి సమాచారం తెలియకుండా సోషల్ మీడియా ప్రచారం చేసి పేపర్ లో వార్త రాసి నా పేరు బదనం చేస్తున్నారని అన్నారు. ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శులు చేసిన రికార్డులన్నీ సోమవారం జరిగే కలెక్టర్ కార్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామన్నారు. మరి వీరి పైన జిల్లా అధికారులు ఎలా చర్యలు తీసుకుంటారనేది వేచి ఉండాల్సిందే.

## పాపన్నపేట్ ఇసుకనిల్వలు స్వాధీనం

**పాపన్నపేట /మెదక్, మార్చి 28 (ప్రజా తీర్పు ):**



కోడిపాక గ్రామ శివారులో అక్రమంగా నిల్వచేసిన 15 ట్రాక్టర్ల ఇసుకను శుక్రవారం సీజ్ చేసినట్లు తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు నమ్మదగిన సమాచారంతో పోలీస్ రెవెన్యూ శాఖ సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి ఇసుకను సాధ్వీనం చేసుకున్నారు. అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హెచ్చరించారు రెవిన్యూ ఆర్ఐ సత్తు స్వామి జేపీవో పోచయ్య ఉన్నారు.

## పోలీసులు వర్సెస్ గ్రామస్తులు: జల్లి గ్రామంలో అట్రాసిటీ సెగ!

- చట్టం అధికార పార్టీకి చుట్టమైందా..? లేక రాజకీయ కక్షసాధింపా?
- తెరపై లేని వ్యక్తిపై కేసులేంటి? - మాజీ ఎంపీపీ జక్కా అశోక్‌ను ఏ-1గా చేర్చడంలో కుట్రదరులెవరు
- ఈ అక్రమ కేసు వెనుక దాగి ఉన్న రాజకీయ పెద్దలు ఎవరు?

**చెన్నారావుపేట మార్చి 28 (ప్రజా తీర్పు)**




న్యాయం చేయాల్సిన రక్షక భటులే భక్షకులుగా మారు తున్నారా? అమాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం పావులుగా వాడుకుంటున్నారా? అంటే అవుననే అంటున్నారు మండల ప్రజలు జల్లి గ్రామస్తులు దొంతర బోయిన కొమ్మాలు మరియు ఆయన కుమారులపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఇప్పుడు మండలంలో తీవ్ర దుమారం రేపుతోంది. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించడం ఉద్రిక్తతకు దారితీసింది.

### అసలేం జరిగింది?

జల్లి గ్రామానికి చెందిన దొంతర బోయిన కొమ్మాలు, ఆయన కుమారులను పోలీసులు అట్రాసిటీ కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ అరెస్టుల వెనుక రాజకీయ పలుకుబడితో పోలీసుల హస్తం ఉందని, ఉద్దేశపూర్వకంగా తప్పుడు సాక్ష్యాలు సృష్టించి వారిని ఇరికించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చట్టాన్ని కాపాడాల్సిన వారే తప్పుడు మార్గాల్లో వెళ్లడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. సినిమాలో లేని పాత్రకు 'మెయిన్ విలన్' రోల్? ఈ ఉదంతంలో అసలైన ట్విస్ట్ ఏమిటంటే.. మాజీ ఎంపీపీ జక్కా అశోక్ వ్యవహారం. సదరు ఘటనతో కానీ, ధర్నాతో కానీ అశోక్‌కు ఎటువంటి సంబంధం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఆయన ఘటనా స్థలంలో లేకపోయినప్పటికీ, కేవలం రాజకీయ ప్రోద్బలంతోనే పోలీసులు ఆయనను ఈ కేసులో ఏ-1 గా చేర్చారని పలువురు ఆరోపిస్తున్నారు. సినిమా స్క్రిప్టును తలపించేలా తెరపై లేని వ్యక్తిని ప్రధాన నిందితుడిగా చూపించడం వెనుక ఉన్న మర్మమేమిటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.చట్టం ఎవరికీ చుట్టం కాదనేది నానుడి.. కానీ ఇక్కడ చట్టం రాజకీయాలకు చుట్టంగా మారిందా? అనే అనుమానం కలుగుతోంది!

### ఉన్నతాధికారుల విచారణ కోరుతున్న ప్రజలు

పోలీసులు పూర్తి ఆధారాలతోనే జక్కా అశోక్‌పై కేసు నమోదు చేశారా? లేక పైస్థాయి ఒత్తిళ్లకు తలొగ్గి ఇలాంటి చర్యలకు పాల్పడ్డారా? అనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. న్యాయం బ్రతికి ఉందా లేక రాజకీయాలకు లొంగిపోయిందా అని మండల వ్యాప్తంగా ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి అసలైన దోషులపై చర్యలు తీసుకోవాలని, రాజకీయ కక్షసాధింపు చర్యలను ఆపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉద్భృతం అవుతున్న డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం

- నిరసన దీక్షలతో హోరెత్తుతున్న హుజురాబాద్ అంబేద్కర్ సెంటర్
- డంపింగ్ యార్డ్ ను షిఫ్ట్ చేయాల్సిందే అంటున్న సిర్సపల్లి మహిళలు

**హుజురాబాద్, మార్చి 28 (ప్రజాతీర్పు)**




కరీంనగర్ వరంగల్ కార్పొరేషన్ లతో సహా పలు మున్సిపాలిటీల చెత్తను హుజురాబాద్ సమీపంలోని సిరిసపల్లి గ్రామ పరిధిలో వేసే వేస్ట్ టు ఎనర్జీ డంపింగ్ యార్డ్ ను వెంటనే వేరే చోటికి తరలించాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలు నిరసన దీక్షతో ఉద్యమాన్ని ప్రారంభించారు. గత ఐదు రోజుల నుండి ప్రతిరోజు పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు దీక్షా శిబిరంలో కూర్చుంటూ డంపింగ్ యార్డ్ ను హుజురాబాద్ నుండి తరలించాలని నినాదాలు ఇస్తూ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. హుజురాబాద్ సమీపంలో 25 ఎకరాల భూమి వేస్టు టు ఎనర్జీ డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు కోసం వినియోగించేలా ప్రతిపాదనలు ప్రభుత్వం తయారుచేసి ప్రైవేటు ప్రభుత్వ భాగస్వామ్యంతో ఎనర్జీ ప్లాంటును నెలకొల్పాలని 2024 నుండి యోచించి రెండుసార్లు ప్రాజెక్టు కోసం టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే. వేస్ట్ టు ఎనర్జీ డంపింగ్ యార్డ్ వల్ల ఉత్పన్నమయ్యే విషకారకాలు హుజురాబాద్ ప్రాంతాన్ని విషతుల్యం చేస్తాయని ఆలోచించినా మేధావులు ప్రజల్లో అవగాహన పెంచుతూనే నిరసన దీక్షలకు శ్రీకారం చుట్టారు . ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రాజకీయాలకతీతంగా ఒక ఉద్యమ అఖిలపక్ష కమిటీ ని నియమించుకొని ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు డంపింగ్ యార్డ్ హుజురాబాద్ నుండి రద్దు చేసే వరకు ఉద్యమ కార్యాచరణ ఉంటుందని పేర్కొంటూ నిరసన దీక్షలలో అన్ని గ్రామాల ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నారు. శుక్రవారం నాడు ఇల్లంతకుంట శ్రీరామనవమి కళ్యాణ ఉత్సవాలకు హాజరయ్యేందుకు వచ్చినటువంటి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు డంప్ యార్డ్ వ్యతిరేక కమిటీ వినతి పత్రం ఇచ్చి హుజురాబాద్ నుండి వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును తరలించాలని కోరారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ ను హుజురాబాద్ నుండి తరలించాలని అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం నాడు దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమాలకు తాను పూర్తిగా సహకరిస్తానని, అసెంబ్లీని వేదికగా చేసుకొని తనవంతుగా ప్రయత్నం చేస్తున్నానని, ప్రస్తుతం కొనసాగుతున్న నిరసనలు తాను కూడా భాగస్వామిని అవుతానని అఖిలపక్ష నాయకులకు హామీ ఇచ్చారు. హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు కూడా నిరసన శిబిరానికి వచ్చి తాను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా వేస్ట్ ఎనర్జీ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమయ్యేందుకు ప్రజలను అఖిలపక్ష కమిటీ నాయకులు చైతన్యవంతం చేస్తున్నారు. శనివారం నాడు సిరసపల్లి గ్రామానికి సంబంధించిన మహిళలు 500 మంది స్వచ్ఛందంగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాకు వచ్చి నిరసన దీక్షలో కూర్చుని ర్యాలీగా వెళ్లి స్థానిక ఎమ్మార్వో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిర్సపల్లి గ్రామ మహిళలు మాట్లాడుతూ తమ గ్రామ పరిధిలో నిర్మించ తలపెట్టిన డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా హుజురాబాద్ ప్రాంతంలోని అన్ని గ్రామాల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములమై డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుండి తరలించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ నేతలు ఈశ్వర్ రెడ్డి రత్నం కొండాల్ రెడ్డి సిరిసిపల్లి ఉపసర్పంచ్ రాజేశ్వరరావు రైతు నాయకుడు వెంకటరెడ్డి తోపాటు పలువురు నిరసన దీక్షలలో పాల్గొంటూ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో తమ వంతుగా కృషి చేస్తున్నారు. ఏది ఏమైనా హుజరాబాద్ లో ఏర్పాటు చేయనున్న వేస్ట్ టూ ఎనర్జీ ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా చేస్తున్న ప్రజా ఉద్యమానికి రోజురోజుకు మద్దతు పెరుగుతూనే ఉందని చెప్పవచ్చు

# హుజూర్ నగర్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఉన్నత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

- 3వార్డ్ లో 5 లక్షల రూపాయలతో బావి రిటర్నింగ్ వాల్ కు శంకుస్థాపన
- పట్టణ ప్రజలకి సురక్షిత మంచి నీరు అందించడమే ప్రధాన లక్ష్యం
- మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



**సూర్యాపేట మార్చి 28 (ప్రజాతీర్పు)**

హుజూర్ నగర్ మూడో వార్డులో వివిధ వార్డులకు మంచినీటి సరఫరా చేస్తునటువంటి బావి గత కొంతకాలంగా ప్రహరీ గోడ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే 5 లక్షల రూపాయలు పెట్టి తక్షణం బావి చుట్టూ రిటర్నింగ్ వాల్ నిర్మించడం కొరకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సహాయ సహకారాలతో శనివారం శంకుస్థాపన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,3వార్డ్ కౌన్సిలర్ సులువ నాగ లక్ష్మి చంద్ర శేఖర్ లు మాట్లాడుతూ ఎండాకాలంలో మున్సిపల్ పరిధిలో ప్రజలకు నీటి కొరకు ఎటువంటి ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని అన్ని వార్డులలో మిషన్ భగీరథకు సంబంధించిన లీకేజీలను రిపేర్ చేస్తున్నామని,మంచినీళ్లకు సంబంధించిన బోరింగులను బావులను పునరుద్ధరించి మరల వృద్ధి లోకి తీసుకొని వస్తున్నామని,మౌలిక సదుపాయాల విషయంలో వెనుక అడుగు వేసేది లేదని,హుజుర్ నగర్ లో అన్ని వార్డ్ లను సమానంగా అభివృద్ధి చేస్తూ హుజూర్ నగర్ మున్సిపాలిటీనీ రాష్ట్రంలోనే ఉన్నత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మోదల కామేశ్వరి సైదులు,కోడి ఉపేందర్ జ్యోతి,దొంతి రెడ్డి పద్మ, యరగని సుష్మ మురళి,శీలం నాగమణి శ్రీను,చెన్నగాని సైదులు, పులిచింతల వెంకటరెడ్డి, అమరారపు ప్రవీణ్,దగ్గుపాటి బాబురావు,చిట్టీపోలు రమేష్,బెల్లంకొండ అమర్ సంధ్య, వల్లపూదాస్ కృష్ణ, అట్లూరి మంజుల హరిబాబు, అమరబోయిన ఊహ సతీష్, బెల్లంకొండ లలిత శ్రీనివాస్, నందిగామ శ్రీను, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఏఈ వినోద్, నర్సిరెడ్డి, వార్డు ప్రజలు బంక శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల వెంకట్ రెడ్డి, నలబోలు భూపాల్ రెడ్డి, సురేష్ నాయక్, రమణారెడ్డి,సారెడ్డి ప్రతాపరెడ్డి, చిచ్చులశరత్, తిరుపతయ్య, గుడిపాటి అనిల్,అంకి రెడ్డి,పగిడి నాగేంద్రబాబు,గుంజ గౌతమ్, పారా సాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## చెందోలిలో ఘనంగా ఎడ్లబండ్ల పోటీలు: విజేతలకు బహుమతుల ప్రధానం...!

**( కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మార్చి 28**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. నేడు చెందోలి గ్రామ యువకులు మరియు భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు, రైతులు మరియు యువకులు తరలివచ్చి ఈ పోటీలను తిలకించారు. ?హోరాహోరీగా సాగిన పోటీలు ?బలప్రదర్శనలో ఎడ్లజతలు పోటాపోటీగా తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు:

**ప్రథమ బహుమతి: నేరెళ్ల నరేష్ గౌడ్**

**ద్వితీయ బహుమతి: మైయిదాం అనన్య శేఖల్ల**

**తృతీయ బహుమతి: బండి వేదన్ను కృష్ణ (అగ్గిమల్ల)**

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పావని దస్తగిరి, ఉపసర్పంచ్ గంగాధర్ మరియు వార్డు సభ్యులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ పోటీల నిర్వహణలో నిర్వాహకులు తోకల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు నగేష్, పెద్దులు, రమేష్, అశోక్ మరియు ఇతర సభ్యులు కీలక పాత్ర పోషిం చారు. గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. మన సంస్కృతిని, గ్రామీణ క్రీడలను ఇలాంటి పోటీల ద్వారా కాపాడుకోవడం సంతోషకరమని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ర్యాలీకి అనుమతి పత్రం - మీర్పేట్ సీఐకి అందజేసిన సంఘ నాయకులు

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మార్చి.28**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని ఏప్రిల్ 5వ తేదీన బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల ర్యాలీ కొరకు మీర్పేట్ సిఐ కి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు బాలాపూర్ శివాజీ చౌక్ బడంగ్పేట్ మీదుగా బాలాపూర్ ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ అనుమతి కావాలని కోరడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమాని కి జగ్జీవన్ సంగం చైర్మన్ కొప్పుల రాజు. నీరుడి శ్రీరాములు. ఇబ్రహీం యాదగిరి. పగడాల ఉమేష్. తిమ్మని సురేష్.కొప్పుల సాయి. మోహన్ నీరుడు సురేష్. జొన్నాడ భరత్. కుమార్ ఎర్ర విశాల్. పాల్గొన్నారు.



## వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదు - ప్రజలు ఆందోళన చెందవద్దు: కలెక్టర్ సి నారాయణ రెడ్డి

**(వై.యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మార్చి.28**

రంగారెడ్డి జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరం నందు సివిల్ సప్లై అధికారులు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వహకులతో జిల్లాలో గ్యాస్ పెట్రోల్, డీజిల్ సరఫరా, వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరాకు ఎటువంటి కొరత లేదని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురికాకుండా, అవసరాన్ని బట్టి సమయానికి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ వినియోగదారులు తరచుగా అవసరం లేకుండా బుకింగ్‌లు చేయడం వల్ల సరఫరా వ్యవస్థపై అనవసర ఒత్తిడి ఏర్పడుతుందని తెలిపారు. గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత, సంబంధిత ఏజెన్సీలు వినియోగదారుల ఇళ్ల వద్దకే సిలిండర్‌ను సరఫరా చేస్తాయని తెలిపారు. ఎవ్వరూ గ్యాస్ ఏజెన్సీలు లేదా గోదాముల వద్దకు స్వయంగా వెళ్లి వేచి ఉండవద్దని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం వినియోగదారుల తేదీ వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్‌ను తప్పనిసరిగా ఇంటి వద్దకే అందజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు కొరత లేదని, ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరి కొరత ఉన్నదని సమస్యలు సృష్టించకుండా, అధిక మోతాదులో తీసుకొని ఇండ్లలో నిల్వ చేసుకోవద్దని, దాని ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అవసరానికి మాత్రమే తీసుకోవాలని సూచించారు. పెట్రోల్ బంకుల నిర్వహకులు వాహనాలలో మాత్రమే పెట్రోల్, డీజిల్ వేయాలని, క్యాన్స్ లో, బాటిల్స్ లో వేయరాదని, ప్రజలకు అవగాహన కల్పించాలని, స్కూల్, ఆసుపత్రి వంటి ప్రాధాన్యత కలిగిన వాహనాలకు సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని, సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని ప్రజలకు గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వహకులు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ప్రజలకు మరోసారి తెలియజేయునది ఏమనగా, గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నందున ఎటువంటి ఆందోళన అవసరం లేదు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో సరఫరా సక్రమంగా కొనసాగుతోంది. కాబట్టి ప్రజలు అపోహలు, వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి దేవి, కేషు రామ్, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, పెట్రోల్ బంకుల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

- తెలుగుదేశం నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్ నియోజకవర్గం కార్యకర్తలకు పిలుపు

**సూర్యాపేట మార్చి 28 (ప్రజాతీర్పు)**

మార్చి 29 ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా హుజూర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం,పార్టీ జెండాలను ఆవిష్కరించడం మరియు కేక్ కటింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ నియోజకవర్గ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హుజూర్ నగర్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీతో పాటు కోదాడ రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహంకు మరియు టౌన్ హాల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం కు నివాళులర్పించడం భారీ కేకు కటింగ్ కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమం ఉన్నందున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అభిమానులు,సానుభూతిపరులు, నందమూరి నారా వంశ వీరాభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్ము గాని వెంకటేశ్వర్లు గౌడ్,టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి,సీనియర్ నాయకులు తమ్మిశెట్టి రాములు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ,హుజూర్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు కష్టాల కనక రత్నం,తెలుగు యువత పట్టణ పార్టీ అధ్యక్షులు నందిగామ నగేష్ , టి ఎన్ టి యు సి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్,సీనియర్ నాయకులు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎండిఆర్ హైస్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్యాపేట మార్చి 28 (ప్రజాతీర్పు)**

హుజూర్ నగర్ పట్టణంలోని ఎండిఆర్ హైస్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 17వ వార్షికోత్సవం మరియు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అత్యంత కోలాహలంగా ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల విశేష స్పందన మధ్య ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల సాధించిన విజయాలను,నిర్వహించిన క్రీడా పోటీల (స్పోర్ట్స్ మీట్) వివరాలను ఈ సందర్భంగా వివరించారు. అనంతరం,అకడమిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పతకాలు (మెడల్స్),ట్రోఫీలు మరియు బహుమతులను ప్రదానం చేశారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్యాలు,ఆటపాటలు ఈ వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చాయి. ఉత్సాహభరితమైన వాతావరణంలో విద్యార్థులు తమలోని సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకలకు పట్టణ ప్రముఖులు,ప్రజాప్రతినిధులు మరియు విద్యాశాఖ అధికారులు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో : సైదా నాయక్ హుజూర్ నగర్ ఎంఈఓ,దొంతగాని శ్రీనివాస్ గౌడ్ -మున్సిపల్ చైర్మన్,తన్నీరు మల్లికార్జున్ రావు - మున్సిపల్ వైస్ చైర్మన్,కోతి సంపత్ రెడ్డి - మున్సిపల్ ఫ్లోర్ లీడర్,యారగని సుష్మ మురళి - 5వ వార్డు సభ్యురాలు,మేరెడ్డి దామోదర్ రెడ్డి - ఎండిఆర్ పాఠశాల చైర్మన్,పింగళి నర్సి రెడ్డి - ఎండిఆర్ ఏఓ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చ్ 09 న జరగబోయే బార్ అసోసియేషన్ ఎలక్షన్ కు నామినేషన్ లు

- ప్రెసిడెంట్ జనరల్ సెక్రటరీ పోస్ట్ లకు నామినేషన్ దాఖలు చేసిన అడ్వకేట్ లు
- బార్ ఎలక్షన్ నందు తమకు మద్దతూ తెలిపి గెలుపు సహకరించాలి
- న్యాయవాదులను విజ్ఞప్తి చేసిన అభ్యర్థులు



**సూర్యాపేట మార్చి 28 (ప్రజాతీర్పు)**

హుజుర్ నగర్ బార్ అసోసియేషన్ కు మార్చ్ 09 న జరగబోయే ఎలక్షన్ కు నామినేషన్ లను జక్కుల వీరయ్య ప్యానెల్ నుండి ప్రెసిడెంట్,జనరల్ సెక్రటరీగా సీనియర్ న్యాయవాది కొణతం శ్రీనివాస్ రెడ్డి,నగేష్ రాథోడ్ తమ నామినేషన్ లను ఎలక్షన్ ఆఫీసర్ ఎంఎస్ రాఘవరవు,వట్టికూటి అంజయ్య కు అందించడం జరిగింది. జాయింట్ సెక్రటరీ గా విజయ దుర్గ,ఎక్సక్యూటివ్ మెంబెర్ గా న్యాయవాది పండ్ల నాగరాజు,కందుల శంబిరెడ్డి నామినేషన్ లు దాఖలు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్యానెల్ కు న్యాయవాదులు మద్దతూ తెలిపి గెలిపిస్తే బార్ అసోసియేషన్ అభివృద్ధి కి పాటుపడుతామని అదేవిదంగా ప్రతి సభ్యుడికి మెంబర్షిప్ ఐడి కార్డులు అందించడం,సభ్యుల సంక్షేమం కోసం సంక్షేమ టిక్కెట్లు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం,మన బార్‌కు బ్యాంక్ ఖాతా ప్రారంభించి, మబలమైన ట్రెజరీని ఏర్పాటు చేయడం. ఇతర బార్ అసోసియేషన్లతో సమానంగా ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడం,కోర్టులో న్యాయమూర్తులు విధించే ఖర్చులు బార్ అసోసియేషన్ ఖాతాకు జమ అయ్యేలా చర్యలు తీసుకొని, మట్రెజరీని మరింత బలోపేతం చేయడం,సభ్యుల సమస్యలను చర్చించి, సమష్టిగా పరిష్కరించేందుకు ప్రతి రెండు నెలలకు ఒకసారి జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించడం,ప్రతి 2 నెలలకు ఒకసారి న్యాయమూర్తులు అనుమతితో, న్యాయవాదులు మరియు కోర్ట్ సిబ్బంది కలిసి సమస్యలు చర్చించే స్నేహపూర్వక సమావేశాలు ఏర్పాటు చేయడం,పరస్పర సమస్యలను అర్థం చేసుకొని సామరస్యంగా పరిష్కరించుకోవడం, ఎలాంటి బాయ్‌కాట్ నిర్ణయం తీసుకోవాలన్న, ఉదయం 10 గంటలకు జనరల్ బాడీ సమావేశం నిర్వహించి,అందరి సమ్మతితో మాత్రమే నిర్ణయం తీసుకోవడం,న్యాయవాదుల కోసం కోర్టులో ఆధునిక లైబ్రరీతో పాటు ఎలక్ట్రానిక్ లైబ్రరీ ఏర్పాటు చేసి, తాజా చట్టాలు,సుప్రీం కోర్ట్ మరియు హైకోర్ట్ తీర్పులు సులభంగా అందుబాటులో ఉండేలా డిజిటల్ సౌకర్యాలు కల్పించడం,కోర్ట్ పరిధిలో ఉన్న పరిశ్రమలు మరియు సంస్థల సహకారంతో కోర్ట్ హాల్ మరియు బార్ అసోసియేషన్‌కు అవసరమైన ఎయిర్ కండిషనర్లు,వాటర్ ప్యూరిఫైయర్లు,ఫర్నిచర్ మరియు ఇతర మౌలిక సదుపాయాలను సమకూర్చడం కోసం, సిఎస్ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత)ద్వారా సహకారం అందించమని అభ్యర్థించి,బార్ అసోసియేషన్ మరియు కోర్టులలో మెరుగైన వాతావరణాన్ని కల్పించి సమగ్ర అభివృద్ధికి దోహదం చేయడం,కోర్ట్ స్టాఫ్ లేదా పోలీసుల నుండి ఏ న్యాయవాదికి సమస్య ఎదురైన,వెంటనే జనరల్ బాడీ సమావేశం నిర్వహించి, బార్ అసోసియేషన్ తరఫున సమస్యను పరిష్కరించడం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయ వాది కొణతం శ్రీనివాస్ రెడ్డి,జక్కుల వీరయ్య, బి. నాగేశ్వరావు(నగేష్ రాథోడ్ ),పండ్ల నాగరాజు, శంబిరెడ్డి,విజయ దుర్గ,ఆజమెరా చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

